
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176


epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 83 | ది.28-5-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## డిజిటల్ కరెన్సీ వచ్చాక పెద్దనోట్లు అవసరం లేదు: చంద్రబాబు



**కడప,మే 27 (వార్తాప్రభ) :** దేశంలో పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని తెదేపా అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. కడపలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పెద్ద నోట్ల రద్దుతో దేశంలో అవినీతి తగ్గించవచ్చని, డిజిటల్ కరెన్సీ వచ్చాక పెద్ద నోట్లు అవసరం లేదని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త గర్వపడే పాలన ఇస్తున్నాం. హామీలన్నీ అమలు చేసే బాధ్యత నాది. సూపర్ సిక్స్ పథకాలు పూర్తి చేసి ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతాం" అని చంద్రబాబు అన్నారు.

# తెలుగుదేశంలో కార్యకర్తే అధినేత

- పార్టీకి ప్రాణం, ఆయుధం కూడా కార్యకర్తలే
- కార్యకర్తల త్యాగాలు వృథా కానివ్వం, అండగా ఉంటాం
- అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలనకు టీడీపీనే ట్రెండ్ సెట్టర్
- 'స్టేట్ ఫస్ట్' మన సంకల్పం- 'పాజిటివ్ పాలిటిక్స్' మన విధానం
- బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన ఏకైక పార్టీ టీడీపీనే
- 45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు నమోదు చేసి రికార్డ్ సృష్టించాం
- 1982 నుంచి నిన్నటి విధ్వంస పాలన వరకు మనది రాజీలేని పోరాటం
- కడప మహానాడు తొలిరోజు ప్రసంగంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు
- వచ్చే ఎన్నికల్లో కడపలో 10కి 10 అసెంబ్లీ స్థానాలు గెలుద్దామని పిలుపు








**కడప,మే 27 (వార్తాప్రభ) :** కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలు సిసలైన అధినేతలని, పార్టీకి ప్రాణం-ఆయుధం కూడా కార్యకర్తలేనని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విధ్వంస పాలకులను ఎదురొడ్డి పోరాడిన కార్యకర్తల త్యాగాలు వృథా కానివ్వమని, వారికి అండగా ఉండి సంక్షేమం అందిస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలనకు టీడీపీనే ట్రెండ్ సెట్టర్ అని, రాష్ట్రం ఫస్ట్ మన సంకల్పమని, పాజిటివ్ పాలిటిక్స్ మన విధానమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఒక ప్రాంతీయ పార్టీగా 45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు నమోదు చేసి రికార్డ్ సృష్టించిన ఏకైక పార్టీ తెలుగుదేశమని అన్నారు. 1982లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం మొదలు... నిన్నటి విధ్వంస పాలన వరకూ రాజీలేని పోరాటంచేశామన్నారు. మంగళవారం కడపలో జరిగిన మహానాడు తొలిరోజు సమావేశంలో ప్రారంభోపన్యాసాన్ని జై తెలుగుదేశం, జోహార్ ఎన్టీఆర్ నినాదాలతోముఖ్యమంత్రి చంద్రబాబు మొదలుపెట్టారు. అంతకుముందు, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి, జ్యోతిని వెలిగించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ క్యాడర్‌ను ఉద్దేశించి ఉద్వేగంగా ప్రసంగించారు.

**ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుంది..** ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడు అంటే అదే జోరు. అదే హోరు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే నా మనసు ఉప్పొంగుతోంది. నాకు ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులందరికీ స్వాగతం. దేశంలో అనేక రాజకీయ పార్టీలున్నాయి. మహానాడులా వేలాదిమంది ప్రతినిధులతో మంచిచెడులు, విధానాలు, ఆలోచనలు చర్చించుకునే ఏకైక పార్టీ మాత్రం తెలుగుదేశమే. రాయలసీమలో మహానాడు అంటే తిరుపతిగా ఉండేది. తొలిసారి దేవుని కడపలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలి మహానాడు కడపలో ఏర్పాటు చేశాం. కడప గడ్డపై ఈ మహానాడు చూస్తుంటే ఎన్నికలు అయ్యి ఏడాదైనా కార్యకర్తల్లో ఆ కసి, ఉత్సాహం, ఉద్వేగం ఏమాత్రం తగ్గలేదు. ఉమ్మడి కడపలో 10 కి ఏడుస్థానాలు గెలిచి సత్తాచాటాం. ఈసారి మరింత కష్టపడితే 10కి 10 మనవే.ఇప్పటి వరకూ మనం 34 మహానాడులు జరుపుకున్నాం. ఈ మహానాడు సువర్ణాక్షరాలతో చరిత్ర సృష్టించబోతోంది. ఏపీ ఆర్థిక పరిస్థితికి దశ దిశ నిర్దేశిస్తుంది. గతంలో మహానాడు అంటే ఎండలు మండేవి. ఈసారి చల్లటి వాతావరణంలో మహానాడు జరుగుతోంది.

**కార్యకర్తల పోరాట ఫలితమే ఈ అద్భుత విజయం..** 2024 ఎన్నికల్లో పార్టీ సాధించిన విజయం అసామాన్యం. 93 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో చరిత్ర సృష్టించామంటే అందుకు పసుపు సైనికుల పోరాటం, త్యాగాలే కారణం. జనసేన, బీజేపీతో కలిసి పోటీ చేయడం ఈ మహా విజయానికి దోహదం చేసింది. ఏమీ ఆశించకుండా దశాబ్దాలుగా గ్రామాల్లో జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే ఇక్కడ ఉన్నాం. దీన్ని ప్రతి నేత కూడా గుర్తుంచుకోవాలి. 43 ఏళ్ల ప్రస్థానంలో దేశంలో ఏ పార్టీ ఎదుర్కోని సంక్షోభాలు ఎదుర్కొన్నాం. పార్టీ పని అయిపోయిందని మాట్లాడినవారి పనే అయిపోయింది కానీ టీడీపీ జెండా రెపరెపలాడుతూనే ఉంది. నాటి ఎన్టీఆర్ చైతన్య రథం, నేను చేసిన వస్తున్నా మీకోసం పాదయాత్ర, లోకేష్ యువగళం వరకూ కార్యకర్తల్లో అదే స్ఫూర్తి.

**గొంతు కోసినా జై తెలుగు దేశం అన్నారు..** పాలన అంటే హత్యా రాజకీయాలు, కక్ష సాధింపులు, వేధింపులు, తప్పుడు కేసులుగా గత పాలకులు మార్చారు. విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. దీన్ని ప్రశ్నించిన టీడీపీ నేతలు, కార్యకర్తలను వెంటాడి వేటాడి ప్రాణాలు తీశారు. అక్రమ కేసులు పెట్టి వేధించారు. కానీ ఒక్క కార్యకర్త కూడా ఎత్తిన జెండా దించలేదు. ప్రశ్నించినవారి గొంతునొక్కేందుకు గొంతులు కోశారు. మన పసుపు సింహం చంద్రయ్య గొంతు కోస్తున్నా జై తెలుగుదేశం అని ప్రాణాలు వదిలాడు. ఎందరో కార్యకర్తలు ప్రాణత్యాగాలు చేశారు. వారి స్ఫూర్తి టీడీపీలో శాశ్వతంగా ఉంటుంది. ఎత్తిన జెండా దించని కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి అధికారంలోకి వచ్చింది. మీ త్యాగాలకు మహానాడు వేదికగా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. మీ త్యాగాలు వృథా కానివ్వం. కార్యకర్తల కష్టాలను గుర్తిస్తాం. సంక్షేమం అందిస్తాం. వర్షాలు వస్తున్నా మహానాడు జయప్రదం చేయాలని వచ్చిన కార్యకర్తలను చూస్తుంటే ఆనందంగా ఉంది.

**పాలనలో టీడీపీ ట్రెండ్ సెట్టర్..** దేశంలో అనేక పార్టీలు ఉన్నాయి. కానీ ప్రజల జీవితాలను ఇంతలా ప్రభావితం

- 7లో






## 5 లక్షల మంది యువతకు 8,000 కోట్ల తో స్వయం ఉపాధి

### – హై లెవెల్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,మే 27 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం అమలు ప్రగతిని డిప్యూటీ సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత ఆశలను ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ ప్రతిష్టాత్మకంగా భావించి రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చిందని అధికారులకు సూచించారు. జూన్ రెండు నుంచి తొమ్మిది వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ ల పంపిణీ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించాలని ఆదేశించారు. జూన్ 10 నుంచి 15 వరకు జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి లో ఒకే సారీ రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జూన్15 తర్వాత గ్రౌండింగ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించి గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ రెండు నాటికి లక్ష్యంగా పెట్టుకున్న ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని ఆదేశించారు. ప్రతి నెలా ఈ కార్యక్రమం చేపట్టి దశలవారీగా పూర్తి చేయాలని, జిల్లా ఇన్చార్జి మంత్రులు, కలెక్టర్లతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లోని యువత గిగ్ వర్కర్లుగా ఉపాధి పొందేందుకు ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు రాజీవ్ యువ వికాసంలో వారికి అవకాశం కల్పించేలా చూడాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. సంక్షేమ శాఖల కార్పొరేషన్ చైర్మన్లకు రాజీవ్ వికాసం కింద అవకాశం కల్పించాలంటూ యువత దరఖాస్తులు చేసుకున్నారు, ఆ దరఖాస్తులన్నిటిని పరిశీలించి సంబంధిత జిల్లా కలెక్టర్లకు వెంటనే పంపేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గత పది సంవత్సరాల కాలంలో సంక్షేమ శాఖలను, రాష్ట్ర యువతను గాలికి వదిలేసారని డిప్యూటీ సీఎం అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో సంక్షేమ శాఖల ద్వారా ఆయా వర్గాలకు అందిన మొత్తాన్ని ప్రజా ప్రభుత్వం కేవలం ఒక్క సంవత్సరంలో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఆయా వర్గాల యువతకు చేయూతనిస్తుంది అన్నారు. దేశ చరిత్రలోనే ఇది ఒక రికార్డు, ఏ రాష్ట్రంలోను ఒక సంవత్సరంలో స్వయం ఉపాధి కోసం

- 2లో




# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు



**పెడన,మే 27 (వార్తాప్రభ) :** సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం( ఐసిడిఎస్ )ఆధ్వర్యంలో మంగళవారం నాడు నియోజకవర్గంలోని గూడూరు మండలం మల్లవోలు పెడన మండలం ముచ్చిలిగుంట గ్రామాలలో మంగళవారం పలు కార్యక్రమాలను నిర్వహించారు. మల్లవోలు గ్రామంలో కిశోరి వికాసం పై జరిగిన కార్యక్రమంలో బాలికల మానసిక దృఢత్వం పై సూపర్వైజర్ రేవతి అవగాహన కల్పించారు. అలాగే యోగ డే గురించి కూడా బాలికలకు వివరించారు. యోగా వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్పి పరసా దుర్గాభవాని అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు. అలాగే ముచ్చిలిగుంట గ్రామంలో కిశోరి వికాసం సమ్మర్ క్యాంపు నిర్వహించారు. ఇక్కడ సిడిపిఓ సముద్ర వేణి పాల్గొని బాలికల అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలు గురించి పలు సూచనలు సలహాలు అందజేశారు. సూపర్వైజర్ కల్పవల్లి అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

# ఘనంగా నెహ్రూ వర్ధంతి




**అమలాపురం,మే 27 (వార్తాప్రభ) :** భారత తొలి ప్రధాని, ఆధునిక భారత రూపశిల్పి, స్వతంత్ర సమరయోధుడు, భారతరత్న స్వర్గీయ పండిట్ జవహర్ల లాల్ నెహ్రూ 61వ వర్ధంతి అమలాపురం పట్టణం నెహ్రూ వీధిలో ఉన్న విగ్రహానికి అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబరు యార్లగడ్డ రవీంద్ర, బీసీ సెల్ జిల్లా మాజీ చైర్మన్ కుడుపూడి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు వస్కా బాబు,మండల అధ్యక్షులు ఏలేశ్వరపు రాధాకృష్ణ,పట్టణ కార్యదర్శి మొల్లేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,మే 27 (వార్తాప్రభ) :** వాకలపూడి హార్బర్ పేట లో మత్స్య శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ ఎంపీ తంగెల్లా ఉదయ్ శ్రీనివాస్ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎంఎస్ వై )పథకం ద్వారా కేంద్ర, మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు ఆదాయం పెంచెందుకు జీవనోపాధి కలిపిస్తూ ఎన్నో పథకాలు అమలు చేస్తున్న సందర్భంలో భాగంగా డీప్ సీ ఫిషింగ్ డవలేప్మెంట్ లో మత్స్య కారుల జీవనోపాధి అభివృద్ధి,తలసరి ఆదాయం పెంచడం కొరకు సాంప్రదాయ మత్స్య కారుడుకి స్టీల్ డీప్ సీ ఫిషింగ్ వెసల్ 2023-2024 సంవత్సరానికి సంబందించి కోటి 20 లక్షల రూపాయలు విలువ చేసే పథకానికి కరప గ్రామానికి చెందిన శిరంగిల సుధాకర్ లబ్ధిదారులుగా ఎంపిక అయ్యారు. నేడు డీప్ సి షిపింగ్ ఓడను కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్,ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబుతో కలిసి ప్రారంభించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మత్స్య కార పెద్దలు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# దేశభక్తి కలిగి ఉండాలి



**పాలకొల్లు,మే 27 (వార్తాప్రభ) :** భారత దేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి కార్యక్రమం మంగళవారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి వర్ధనపు శాంత కుమారి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయ వేసవి శిక్షణా కార్యక్రమం రిసోర్స్ పర్సన్ కే.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలను అమలు పరచి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపారని, పిల్లలను ఎంతగానో ప్రేమించేవారని, చిన్నారులు చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారని, విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండాలని అన్నారు. యం. దినేష్ అనే విద్యార్థి నెహ్రూ జీవిత చరిత్రను క్లుప్తంగా ఆంగ్లం లో వివరించి చెప్పాడు. భారత ప్రభుత్వం నెహ్రూ జ్ఞాపకార్ధంగా విడుదల చేసిన ఒక రూపాయి, ఐదు రూపాయల నాణెములను మరియు పోస్టల్ స్టాంపులను కొల్లాబత్తుల సూర్య కుమార్ గ్రంథాలయంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొని నెహ్రూ కి నివాళులర్పించారు.

# వైద్యుల సేవాభావం అభినందనీయం : సూపరింటెండెంట్ లావణ్య కుమారి



**కాకినాడ,మే 27 (వార్తాప్రభ) :** వేసవి కారణంగా రక్త దాతల సంఖ్య తగ్గిపోవడం వల్ల కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జిజిహెచ్) బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలు తగ్గిపోయాయి.ఈ తరుణంలో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు రక్తం అందించడంలో అంతరాయం కలగకూడదనే సదుద్దేశంతో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్య కుమారి, రంగరాయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణు వర్ధన్ ప్రోత్సాహంతో జీజీహెచ్‌లో పనిచేస్తున్న సుమారు 20 మంది జూనియర్ వైద్యులు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ లావణ్య కుమారి మాట్లాడుతూ వేసవి కాలంలో రక్త దాతలు తక్కువగా ముందుకు రావడం వలన ప్రతీ ఏటా రక్త నిల్వల కొరత ఎదురవుతుందని అయితే, ఈసారి దీనిని ముందుగానే గుర్తించి జూనియర్ వైద్యులు చొరవ చూపి రక్తదానం చేయడం అభినందనీయం అని అన్నారు.వైద్యులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించడమే కాక, మానవతా విలువలు కలిగిన వ్యక్తులుగా సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా సేవాభావంతో ముందుకు వచ్చిన వైద్యులందరికి అభినందనలు తెలియజేస్తూ వారు చూపిన అంకితభావం ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎమ్.పి.ఆర్. విఠల్, ఆర్.ఎమ్.సి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా మహేశ్వర రావు,డాక్టర్ శశి,డిప్యూటీ సి.ఎస్. ఆర్.ఎమ్.వో డాక్టర్ వి. వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్య యోగం..

- యోగాసనాలు మనిషి ఆరోగ్యానికి దారిదీపాలు
- విజయవంతంగా యోగాంధ్ర మాసోత్సవాల ఏడో రోజు కార్యక్రమాలు
- వీఎంసీ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్





**విజయవాడ,మే 27 (వార్తాప్రభ) :** మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి మార్గం వేసే యోగా విశిష్టతపై ప్రజలకు అవగాహన కల్పించి, జీవితంలో యోగాసనాల అభ్యసనను భాగం చేసుకునేలా ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా, విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డులో ప్రతిరోజూ యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయని విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం బీఆర్‌టీఎస్ రోడ్డు శారదా కళాశాల వద్ద జరిగిన ఏడో రోజు యోగాసనాల కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ వివిధ శాఖల అధికారులతో కలిసి యోగాసనాలను ప్రాక్టీస్ చేశారు. అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ ప్రతినిధి సత్యనారాయణ మార్గనిర్దేశనంలో యోగాసనాల అభ్యసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమం సందర్భంగా వీఎంసీ అదనపు కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ యోగాసనాలు మనిషి ఆరోగ్యానికి దారిదీపాలని, ప్రతిఒక్కరూ యోగా, ధ్యానాన్ని జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని, యోగాను నేర్చుకొని జీవితాంతం ఆచరించాలని సూచించారు. మన భారతీయ సంస్కృతి ప్రపంచానికి ఇచ్చిన అమూల్య బహుమతి యోగా అని, ఇది కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక ఆరోగ్యానికి దృఢత్వం చేకూర్చుతుందని పేర్కొన్నారు. యోగాచరణను ఏదో ఒక్కరోజుకే పరిమితం చేయకుండా తమ జీవనశైలిలో భాగం చేసుకోవడం ద్వారా రోజువారీ పనిలో మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశముంటుం దన్నారు. జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, మెడికల్ ఆఫీసర్ డా. వై.రత్న ప్రియదర్శిని, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, నగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి అవకాశాలు యువత సద్వినియోగం చేసుకోవాలి - ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

**మైలవరం,మే 27 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (SEEDAP) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న స్వయం ఉపాధి అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.సుమారు 10 నుంచి 20 మంది యువకులు కలిసి ఒక గ్రూపుగా సీడాప్ ను సంప్రదిస్తే, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసే శిక్షణ అందించబడుతుందన్నారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా బ్యాంకు లింకేజీ, సబ్సిడీ రుణాలు మంజూరు చేయించి, స్వయం ఉపాధి యూనిట్లను నెలకొల్పేందుకు సహకరించనున్నట్లు తెలిపారు. మైలవరం నియోజకవర్గంలో దీన్ని పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమాల ద్వారా యువతను స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడమే లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధి సంస్థ విజయనగరంలోని సెంచురియన్ యూనివర్సిటీ సహకారంతో వివిధ రంగాలలో శిక్షణ కల్పిస్తోంద న్నారు.ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతిపాదిత ప్రాముఖ్యమైన ఎంటర్‌ప్రెన్యూర్ మోడల్స్,కృషి ఆధార్, స్మార్ట్ ఫిషరీస్ యాప్, పునర్వినియోగ ఆక్వాకల్చర్ (RAS), అరకు కాఫీ పాయింట్, గోల్డెన్ గ్రాస్ ఉత్పత్తులు, డ్రాగన్ ఫ్రూట్ సాగు, డ్రోన్ స్ప్రేయింగ్, హైడ్రోపోనిక్స్ వ్యవసాయం, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్, దుస్తుల తయారీ, రక్షిత కూరగాయల సాగు, పూల రక్షిత సాగు (ఫ్లోరికల్చర్), బటన్ మష్రూమ్ ఉత్పత్తి, పేవర్ బ్లాక్స్ తయారీ, సుద్ద తయారీ యూనిట్, మురుగునీటి శుద్ధి కేంద్రం (STP), పందుల పెంపకం,గొర్రెలు/మేకల పెంపకం లలో తర్ఫీదు ఇవ్వనున్నారని వెల్లడించారు.ఈ శిక్షణ అవకాశాలను రాష్ట్రంలోని నిరుద్యోగ యువత పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.స్వయంగా ఉపాధి సాధించి, తమ భవిష్యత్తును నిర్మించుకునే దిశగా ముందడుగు వేయాలని సీడాప్ అధికారులు విజ్ఞప్తి చేశారు.మరింత సమాచారం కోసం 8019099919, 8074836429 ఫోన్ నెంబర్ల ను సంప్రదించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

# 5 లక్షల మంది యువతకు 8,000 కోట్ల తో స్వయం ఉపాధి

(మొదటి పేజీ తరువాయి)

ఎనిమిది వేల కోట్లు ఖర్చు చేసిన దాఖలాలు లేవని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఇంతటి గొప్ప కార్యక్రమం ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యమైంది అన్నారు. ఈ పథకాన్ని విజయవంతం చేయడం కోసం వారం క్రితమే ఎస్ ఎల్ బి సి సమావేశం నిర్వహించాం, ఆ తర్వాత సంక్షేమ శాఖ అధికారులు బ్యాంకర్లతో తరచూ మాట్లాడుతూ ఈ స్వయం ఉపాధి పథకాన్ని చివరి దశకు చేర్చారనీ అభినందించారు. వెంట నే కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జూన్ 2న సాక్ష్యం లెటర్ల పంపిణీ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అవసరమయ్యే అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. హై లెవెల్ కమిటీ సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ యాస్మిన్ భాషా, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ స్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

- క్రిస్టియన్ ఫెలోషిప్ సంఘ సభ్యుల విజ్ఞప్తి



**వినన్నపేట,మే 27 (వార్తాప్రభ) :** స్థానిక క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రైస్తవులకు ప్రత్యేకంగా స్మశాన వాటిక కు భూమి కేటాయించాలని కోరుతూ మండల తహసిల్దార్ కె లక్ష్మీ కళ్యాణి కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ అధ్యక్షుడు చిన్ని విజయబాబు మాట్లాడుతూ మానవ జీవితంలో వారి మనుగడకు నీరు గాలి ఆహారం ప్రతి ఒక్కరికి ఎంత అవసరమో అదేవిధంగా మతాలు వారీగా స్మశానవాటికలు కూడా అంతే అవసరమని ప్రతి ఒక్క మతానికి ప్రతి ఒక్క గ్రామంలో కూడా స్మశాన వాటికల మౌలిక వసతులు కల్పించే విషయంలో ప్రభుత్వం ముందుకు రావాలని ఎన్నికల హామీగా స్థానిక నాయకులు ఒక అంశంగా చేర్చాలని ఈ హామీ వలన ఓటు బ్యాంకు గుండు గుత్తగా ఒడిసి పట్టుకునే అవకాశం ఉంటుందని ప్రభుత్వాలు ఓటు బ్యాంకుని కొల్లగొట్టేందుకు ఎన్నో హామీలను ప్రజలకు ఇస్తున్నాయని స్మశాన వాటిక లకు మౌలిక వసతులు కల్పించకపోతే చనిపోయిన వారి కోసం బ్రతికున్న వారు పడే ఇబ్బందులు వర్ణించటం కూడా కష్టమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి పచ్చిగోళ్ళ జాషువ మాట్లాడుతూ స్మశాన వాటిక లేకపోవడం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు నివేశన స్థలాలు అందించాలని తమ సంఘం తరపున విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ ఫెలోషిప్ ఉపాధ్యక్షుడు డి. ఏలియా, జాయింట్ సెక్రెటరీ కే. జాన్ వెస్లీ, డి.సి బాబురావు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకలు... కేటీఆర్ పిలుపు

**తెలంగాణ,మే 27 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జూన్ 2వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు జరుగుతాయని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా పార్టీ కార్యాలయాలతో పాటు, నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండల కేంద్రాల్లో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగురవేసి, ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున సంబరాలు జరపాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో జరిగే ప్రధాన కార్యక్రమంలో పార్టీ వ్యవస్థాపక సభ్యులు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి పాల్గొని జాతీయ పతాకాన్ని, పార్టీ జెండాను ఆవిష్కరిస్తారని వెల్లడించారు. ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. అదేవిధంగా, రాష్ట్రంలోని అన్ని జిల్లా పార్టీ కార్యాలయాల్లో జిల్లా అధ్యక్షుల నేతృత్వంలో జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాలను ఎగురవేసి సంబరాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కేంద్రాలతో పాటు అన్ని నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాల్లోనూ జాతీయ పతాకాన్ని, గులాబీ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ అవతరణ సంబరాలను ప్రజలతో కలిసి జరుపుకోవాలని కేటీఆర్ అన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, "14 ఏళ్ల అలుపెరగని పోరాటం, ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలి.

# గన్నవరం గౌడ పేటలో దుస్థితి



**గన్నవరం,మే 27 (వార్తాప్రభ) :** రాజావారి చేపల సినిమాను తలపించేలా రహదారి.శంకుస్థాపన చేసి శిలాఫలకంపై పేర్లు కే అంకితం ఐనా రహదారి.టిడిపి ప్రభుత్వం లో రోడ్లు,డ్రైనేజీలు ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిర్మాణం చేయాలని పాలకులు ఆదేశాలు నిర్లక్ష్యం.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు తుంగలో తొక్కుతున్న అధికారులు. మునుగుతున్న ఒడ్డుతోనిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానికులు.

# భారీ ధర పలికిన అభయాంజనేయ స్వామి వారి లడ్డు..



**కృత్తివెన్ను, మే 27 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండల ఎండపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గాంధీనగరం గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు హనుమజ్జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన స్వామివారి లడ్డు వేలంపాటలో ఒక లక్ష 63 వేల రూపాయలకు గాంధీనగర్ గ్రామానికి చెందిన ప్రత్తి రామాంజనేయులు (రాము)పాడుకున్నారు. ఆయన్ను దేవస్థాన నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. మచిలీపట్నం డివిజన్ పరిధిలో అత్యంత ఎక్కువ ధర పలికిన లడ్డు ఇదేనని కమిటీ వారి పేర్కొన్నారు.

# మండల ఉద్యోగులకు యోగాంధ్ర శిక్షణా తరగతులు



**విస్సన్నపేట,మే 27 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీ కావలి శంకరరావు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జరిగిన యోగాంధ్ర శిక్షణా తరగతులలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఎంపీడీవో చిన్న రాట్నాలు మండల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య నమస్కారాలతో పాటు అన్ని రకాల యోగాసనాలు నందు శిక్షణ ఇచ్చారు. సచివాలయాల పరిధిలో గ్రామాలలో ఏ విధంగా శిక్షణ ఇవ్వాలనే విషయాలను వారికి శిక్షకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీవో చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మి కుమారి లు మాట్లాడుతూ జూన్ 21న యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని సంపూర్ణ ఆరోగ్యానికి పరమపద సోపానం వంటిది యోగ అని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# వైసిపి నేత తన్నీరు పరామర్శ



**పెనుగంచిప్రోలు, మే 27 (వార్తాప్రభ) :** జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు గ్రామంలో మారపోగు పృధ్వి ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించారు. మంగళవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ,అదేవిధంగా గ్రామానికి చెందిన బోళ్ల శ్రీనివాసరావు ఇటివల కాలంలో అనారోగ్యంతో మరణించారు, వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చాట్ల సునీత, గ్రామ వై ఎస్ ఆర్ పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల శంకర్, నియోజవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు దేరంగుల శీను,ఇటూరి, వెంకట్, పొడుగు. లక్ష్మి ణ రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు రవి, బీసీ సెల్ ఉపాధ్యక్షులు చేని రాంబాబు, జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి యర్రంశెట్టి నాగబాబు, గ్రామ కార్యదర్శి బొజ్జ సాయి, తదితరులు పాల్గొన్నారు.



మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు పిలుపుమేరకు కడపలో జరుగుతున్న మహానాడు లో పాల్గొన్న జి.కొండూరు మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్,మరియు వివిధ గ్రామాల నాయకులు లంక నాగేశ్వరావు, కేసరి వెంకటేశ్వర రెడ్డి తదితరులు.

-జి.కొండూరు,మే 27 (వార్తాప్రభ) :

# అమెరికా పర్యటనకు కేటీఆర్

**డాలస్‌లో తెలంగాణ ఆవిర్భావ, బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు**
**లండన్‌లో 'ఇండియా వీక్ 2025'లో కేటీఆర్ కీలక ప్రసంగం**
**వివిధ వర్గాల ప్రజలు, విద్యార్థులతో కేటీఆర్ సమావేశాలు**

**హైదరాబాద్, మే 27** :(వార్తా ప్రభ ప్రతినిధి)బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లండన్, అమెరికా పర్యటనకు బయల్దేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ముఖ్యంగా అమెరికాలోని డాలస్‌లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలతో పాటు, బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సంబరాల్లో కూడా కేటీఆర్ పాల్గొంటారు.కేటీఆర్ తన పర్యటనలో భాగంగా మొదట యూకే వెళ్లనున్నారు. ఈ నెల 30న లండన్‌లో బ్రిడ్జ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే ప్రతిష్ఠాత్మక "ఇండియా వీక్ 2025" సదస్సులో ఆయన ప్రధాన ఉపన్యాసం చేయనున్నారు. ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, ఇతర ప్రముఖులు పాల్గొంటారు. ఈ వేదికపై కేటీఆర్, బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ సాధించిన అభివృద్ధి, వినూత్న ఆవిష్కరణల గురించి వివరించనున్నారు. తెలంగాణ విజయ ప్రస్థానాన్ని, అభివృద్ధి నమూనాని అంతర్జాతీయ సమాజానికి తెలియజేయనున్నారు.అదే రోజు వార్విక్‌లో, మొబిలిటీ టెక్నాలజీ రంగంలో తెలంగాణకు చెందిన ఆవిష్కరణలకు నిదర్శనంగా నిలిచిన ప్రాగ్మాటిక్ డిజైన్ సొల్యూషన్స్ లిమిటెడ్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించనున్నారు. ఈ కేంద్రం మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్ ల్యాండ్ రోవర్ వంటి ప్రపంచ ప్రఖ్యాత ఆటోమోటివ్ సంస్థలకు పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ అండ్ డీ) సేవలను అందించనుంది. ఇందులో అత్యాధునిక నీర్ షోర్ హార్డ్‌వేర్-ఇన్-లూప్ టెస్ట్ సెంటర్ కూడా ఉంది.యూకే పర్యటన ముగించుకున్న అనంతరం కేటీఆర్ అమెరికా వెళ్తారు. అక్కడ తెలంగాణ ఎన్ఆర్ఐలు నిర్వహించే పలు ముఖ్యమైన కార్యక్రమాలకు ఆయన హాజరవుతారు. జూన్ 1న టెక్సాస్ రాష్ట్రంలోని ఫ్రిస్కో నగరంలో ఉన్న కొమెరికా సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల రజతోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ భారీ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా నిలిచిన వేలాది మంది ప్రవాస భారతీయులు పాల్గొంటారని అంచనా.జూన్ 2న కేటీఆర్, డాలస్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ (యూటీ డాలస్)లో భారతీయ విద్యార్థులతో సమావేశమవుతారు. తన ప్రసంగాలు, పనితీరుతో యువతకు స్ఫూర్తిగా నిలిచే కేటీఆర్, ఈ సందర్భంగా నూతన ఆవిష్కరణలు, ఎంట్రప్రెన్యూర్‌షిప్‌తో పాటు భవిష్యత్ భారత నిర్మాణంలో విద్యార్థుల పాత్ర గురించి ప్రసంగించనున్నారు.ఈ పర్యటనలో కేటీఆర్ వివిధ దేశాల మేధావులు, రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, విద్యార్థులతో సమావేశమై తెలంగాణ ప్రగతిని, ఇక్కడి అవకాశాలను వివరించనున్నారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్, పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ తదితరులు హైదరాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరారు. కేటీఆర్ యూకే, యూఎస్ పర్యటన పట్ల అక్కడి ఎన్ఆర్ఐలు, వ్యాపారవేత్తలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# న్యూ జెర్సీ లో తెలంగాణ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలు



**కూకట్ పల్లి, మే 27(వార్తాప్రభ):**అమెరికా న్యూ జెర్సీ లోని ప్రిన్స్టన్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ మరియు డలాస్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సన్నాహక వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బాల్కా సుమన్, మాజీ ఎమ్మెల్యే గద్దరి కిషోర్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ గ్యదారి బాలమల్లు, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చంటి తో కలిసి జిహెచ్ఎంసి వివేకానంద నగర్ 122 డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతో కృషి చేశారని, చావు నోట్ల తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని తెలంగాణ రాష్ట్ర డెవలప్మెంట్ కోసము అలుపెరుగని కృషిచేసి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టి, తెలంగాణ ప్రజలు సగర్వంగా తల ఎత్తుకునేలా చేశారని అన్నారు. డలాస్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ మరియు బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొనే కార్యక్రమానికి ఎన్నారై సోదరులు అందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

**రాజన్న సిరిసిల్ల, మే 27(వార్తాప్రభ)** వేములవాడ నియోజవర్గంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంగళవారం రెండో విడత క్రింద వేములవాడ అర్బన్ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు 370 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు విప్, కలెక్టర్ తో కలిసి అగ్రహారం వద్ద ఉన్న ఫంక్షన్ హాల్ లో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వేములవాడ నియోజకవర్గం లోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని ఉద్దేశంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని అదనంగా ఇవ్వాలని కోరానని దీంతో ఆయన వెంటనే స్పందించి 1750 మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారని గుర్తు చేశారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం త్వరితగతిన ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, రూ.20 వేల కోట్ల రైతు రుణమాఫీ, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, తదితర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని వివరించారు. ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ వేములవాడ అర్బన్ మండలంలో 370 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు.

# సేవా కార్యక్రమాల్లో తరిస్తున్న మనాలి!!

● రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ ● ఎమ్మెల్యే ఆలోచన మేర సేవా కార్యక్రమాలు ● రామగుండం ప్రజలకు అండగా నిలవడమే ధ్యేయం ● మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్





పెద్దపల్లి/ గోదావరిఖని: మే 27 (వార్తాప్రభ ప్రతినిధి)రామగుండం ప్రజలకు అండగా నిలవడమే ధ్యేయం అని మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనాలి రోగులను, గర్భిణీ స్త్రీలను ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. శిశువులను ఎత్తుకుని మురిసిపోయారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.....ఎమ్మెల్యే ఆలోచన మేర సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆప్యాయంగా పలకరిస్తూ అందరిని అక్కున చేర్చుకుంటున్న మనాలి సేవా కార్యక్రమాల్లో తరిస్తున్నారని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా మనాలి వెంట ఆర్ఎంఓ డాక్టర్ రాజు, పలువురు డాక్టర్లు, సేవా సమితి సభ్యులు ఉన్నారు.

# తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావం

● కళాకారుల సంక్షేమమే ఫోక్ ఇండస్ట్రీ లక్ష్యం ● ప్రభుత్వం500 గజాల స్థలం ఇచ్చి కళాకారులను ఆదుకోవాలి ● తెలంగాణ సాధనలో కళాకారులది ప్రధాన పాత్ర







**కుత్బుల్లాపూర్ మే 27 (వార్తాప్రభ)** : గత 30 సంవత్సరాల నుండి కళనే నమ్ముకుని జీవనం సాగిస్తూ, తెలంగాణ ఉద్యమంలో 20 సంవత్సరాల పాటు ఎనలేని కృషిచేసి తెలంగాణ రావడంలో ప్రధాన భూమిక వహించింది కళాకారులని పలువురు నేతలు అన్నారు, కొమురవెల్లి లోని హొటల్ వన్ లో జరిగిన తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ సమావేశంలో వివిధ రంగాల కళాకారులు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా కలకు జీవం పోస్తూ ఎవరికి వారికి జీవిస్తున్న తామంతా ఇప్పుడు ఒకటై ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కళాకారులకు ఎటువంటి చేయూతలేదని ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ కళాకారులను ఆదుకోవాలని వారి కుటుంబాల్లో వెలుగు నింపాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు, **తీర్మానాలు** ప్రభుత్వం ఒక్కొక్క కళాకారునికి 500 గజాల భూమిని కల్పించాలి, కళాకారులకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలి, వృద్ధ కళాకారులకు పెన్షన్లు ఇవ్వాలి, కళాకారులకు గుర్తింపు కార్డులు ఇస్తూ ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించాలి, కళాకారులకు ఆరోగ్య భీమా ఇస్తూ ఇన్సూరెన్స్ కార్డులు మంజూరు చేయాలి, ఈ సందర్భంగా తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ కమిటీని ప్రకటించడం జరిగింది. అధ్యక్షుడిగా పత్తిపాటి రమణాకర్,ప్రధాన కార్యదర్శిగా సత్తార్ బాయ్,కోశాధికారిగా గజ్వేల్ వేణు, ఉపాధ్యక్షులుగా జివిల్ నాందేవ్, ఫోక్ ఇండస్ట్రీ సలహాదారులుగా దరువు అంజన్న, మిట్టపల్లి సురేందర్, అంతడుపుల నాగరాజ్, అభినయ శ్రీనివాస్, కోదారి శీను, అంబటి వెంకన్న, బైరాగి మోహన్, కళాంజలి రాజేష్, దత్తాత్రేయ, చికోడు నరసింహులు, కాదూరి గణేష్,వస్పరి విష్ణు, కాపర్తి మల్లికార్జున్ ఉన్నారు, కోర్ కమిటీ సభ్యులుగా జడల రమేష్,మాట్ల తిరుపతి, శంకర్ బాబు, వడ్లకొండ అనిల్, బుర్ర సతీష్, పొద్దుపొడుపు శంకర్, మాంకాల ప్రసాద్, మల్లిక్ తేజ,పాత శ్రీధర్, గణ శ్యామ్, బుర్ర నటరాజ్, ఓరుగంటి శేఖర్, కోడం సంతోష్, తేలు విజయ, వినోద్, విజువల్ శ్రీనివాస్ తదితరులను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా బిఆర్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి, గొల్లపల్లి ఆంజనేయులు కళాకారులను శాలువలు మేమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు.

# స్పోర్ట్స్ ద్వారా డిసిప్లిన్, ఫిజికల్ ఫిట్నెస్!!

● మానసిక ఒత్తిడిని జయించే ఏకైక ఆయుధం ● టార్గెట్ పెట్టుకుని ముందుకు సాగితే విజయం తథ్యం ● ఉజ్వల భవిష్యత్తు కోసం సింగరేణి ముందు వరుసలో ● ఆర్జీవన్ ఎస్ఓ టు జిఎం గోపాల్ సింగ్ ● పర్సనల్ డివైజియం కిరణ్ బాబు







పెద్దపల్లి/ గోదావరిఖని: మే 27 (వార్తాప్రభ ప్రతినిధి)స్పోర్ట్స్ ద్వారా డిసిప్లిన్, ఫిజికల్ ఫిట్నెస్ సాధ్యపడుతుంది అని ఆర్జీవన్ ఎస్ఓ టు జిఎం గోపాల్ సింగ్, పర్సనల్ డివైజియం కిరణ్ బాబు అన్నారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలోని ఆర్.సి.ఓ.ఏ. క్లబ్ ఇండోర్ స్టేడియంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఆటలలో కోచింగ్ తీసుకున్న స్టూడెంట్స్ అందరికి స్పోర్ట్స్ జెర్సీ ఉచితంగా పంపిణీ చేశారు సింగరేణి యాజమాన్యం. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ...... మానసిక ఒత్తిడిని జయించే ఏకైక ఆయుధం స్పోర్ట్స్ అని తెలిపారు. టార్గెట్ పెట్టుకుని ముందుకు సాగితే విజయం తథ్యం అని విద్యార్థులకు సూచించారు. ఉజ్వల భవిష్యత్తు కోసం సింగరేణి ముందు వరుసలో నిలుస్తుంది అని ఈదాది నుండి సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్ ప్రారంభించనున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ యొక్క సమ్మర్ స్పోర్ట్స్ కోచింగ్ ఎండింగ్ సెర్మనీలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావు, ఆఫీసర్స్ అసోసియేషన్ బాధ్యులు శ్రీనివాస్, కార్మిక సంఘం నాయకులు పోచయ్య, స్పోర్ట్స్ సూపర్వైజర్ రమేష్, కోఆర్డినేటర్ సంతోష్ అధిక సంఖ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హైదరాబాద్

## ఆదరించిన రామగుండం అభివృద్ధి ముఖ్యం!!

● టాప్ మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం
● ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ, సమస్యలు పరిష్కరిస్తాం ● 20 కోట్లతో క్లోజ్డ్ డ్రైనేజ్ సిస్టం నిర్మాణం
● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





పెద్దపల్లి/ గోదావరిఖని: మే 27 (వార్తాప్రభ ప్రతినిధి)ఆదరించిన రామగుండం అభివృద్ధి ముఖ్యం అని ఈ ప్రాంతాన్ని టాప్ మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం కళ్యాణ్ నగర్ ప్రాంతంలో క్లోజ్డ్ డ్రైనేజ్ సిస్టం నిర్మాణ పనులను ప్రారంభించారు. సుమారు రెండు కిలోమీటర్ల వరకు 20 కోట్ల రూపాయల నిధులతో ఈ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ, సమస్యలు పరిష్కరిస్తాం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వందలాది కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రామగుండం నగల పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## కొంపల్లి మున్సిపాలిటీని ప్రణాళిక బద్ధంగా మరింత అభివృద్ధి పరచాలి

**సమీక్షా సమావేశంలో అధికారులకు ఆదేశించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**పేట్ బషీరాబాద్ మే 27 (వార్తాప్రభ)** : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ట్రాఫిక్ సమస్య, నత్తనడకన కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, అభివృద్ధి పనులు, శానిటేషన్ సమస్యలతో పాటు పలు సమస్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత పదేళ్ల కాలంలో గ్రేటర్ హైదరాబాద్ నగరానికి దీటుగా శివారు మున్సిపాలిటీలైనా కొంపల్లి, దుండిగల్, నిజాంపేట్ కార్పొరేషన్ ప్రాంతాలు గణనీయంగా అభివృద్ధి చెందాయని, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కొంపల్లి మున్సిపాలిటీని ప్రణాళికాబద్ధంగా మరింత అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ చంద్రమోహన్ రెడ్డి, కమిషనర్ కృష్ణారెడ్డి, మేడ్చల్ ఏసిపి వెంకట్ రెడ్డి, అల్వాల్ ట్రాఫిక్ ఇంచార్జ్ సిఐ హనుమాన్ గౌడ్, ఇంజనీరింగ్, ఇరిగేషన్ లతో పాటు పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ సమీపంలో మహిళ దారుణ హత్య

**రాజన్న సిరిసిల్ల, మే 27(వార్తాప్రభ)** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్ అతి సమీపంలో మల్లవ్వ అనే మహిళను ఈరోజు అతి కిరాతకంగా హత్య చేశారు.

# ఆవిర్భావ సంబరాలు అంబరాన్ని అంటాలి

● రాష్ట్ర కీర్తి ప్రతిబింబించేలా విజయోత్సవాలు
● ఆవిర్భావ దినోత్సవ కోఆర్డినేషన్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైద్రాబాద్, మే 27** :(వార్తా ప్రభ ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల సంబరాలు అంబరాన్ని అంటే లా అధికారులు ప్రణాళికా బద్ధంగా ఏర్పాట్లు చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కోఆర్డినేషన్ సమావేశంలో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ కేంద్రంగా జిల్లాలో జూన్ 2న జరుగుతున్న ఏర్పాట్లను ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం సమీక్షించారు. జూన్ 2న సీఎం రేవంత్ రెడ్డి అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించడం ఆ తరువాత పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించనున్న జెండా వందనం, మార్చ్ ఫాస్ట్, ప్రసంగం, అధికారులకు మెడల్స్ పంపిణీ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ప్రధానంగా హైదరాబాద్ ఆ తర్వాత జిల్లా కేంద్రాల్లో ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో ఇంచార్జి మంత్రులు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ లోను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వాణపై సమీక్షించారు. ఈసారి అవతరణ ఉత్సవాలకు రాష్ట్ర అతిథులుగా జపాన్ మేయర్, మిస్ వరల్డ్ విజేతలు హాజరై వేడుకలను తిలకించనున్నారని ఈ సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఎన్నికల కోడ్ మూలంగా గత సంవత్సరం అనుకున్న మేరకు పెద్ద ఎత్తున అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించలేకపోయాం ఈసారి విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర కీర్తిని ప్రతిబింబించేలా అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను నిరంతరం సమీక్షిస్తుంటారు ఎక్కడైనా ఏ అధికారికైనా ఎలాంటి ఇబ్బంది లేదా ఉత్సవాలు గొప్పగా నిర్వహించేందుకు మంచి ఆలోచనలు ఏవైనా ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చని అధికారులు ఎలాంటి సంశయానికి గురికావలసిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు,డిజిపి జితేందర్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, స్పెషల్ సీఎస్లో లు వికాస్ రాజ్ ,రఘునందన్ రావు, సమాచార శాఖ కమిషనర్ హరీష్, పోలీస్ అధికారులు సివి ఆనంద్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## 'ఆపరేషన్ వైసీపీ'.. స్టార్టయిందా..?

ఆపరేషన్ వైసీపీ.. అంటే.. వైసీపీని కాపాడుకునే ప్రయత్నం. ఆది నుంచి అన్ని విషయాల్లోనూ పార్టీని అన్ని విధాలా కాపాడుకునే ప్రయత్నం ప్రారంభమైందా? అంటే.. వైసీపీ వర్గాల నుంచి ఔననే సమాధానం వస్తోంది. మద్యం కుంభకోణం కేసు తీవ్రతరం కావడం.. ఇటీవల సీఎం చంద్రబాబు కూడా.. కేంద్రం చెవిలో వేయడం.. ముఖ్యంగాకేంద్ర హెూం మంత్రి అమిత్ షా వంటివారు.. కూడా చంద్రబాబుకు ఈవిషయంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్న చర్చ సాగుతుండడంతో జగన్ అలెర్టయ్యారన్న సంకేతాలు వస్తున్నాయి.ఒకవేళ ఆయన జైలుకు వెళ్లాల్సి వస్తే.. వెళ్లేందుకు సిద్ధమని ఆయనే స్వయంగా చెప్పారు. "రండి. విజయవాడలోనే ఉన్నా.. జైలు కొత్తకాదు.. కేసులు కూడా కొత్తకాదు. రాజకీయాలలో ఉన్నప్పుడు వాటికి భయ పడతామా!" అని తేల్చి చెప్పారు. ఈ మాట ఆయన నోటి నుంచే వచ్చిందంటే.. విషయం ఆయన వర కు చేరిందన్నది పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో గతంలో మాదిరిగా ఆయన జైలుకు వెళ్తే... పార్టీని కాపాడేందుకు ఎవరూ లేరు. అమ్మ, చెల్లి కూడా రివర్స్ అయ్యారు.ఈ క్రమంలోనే ముందుగానే పార్టీ విషయంపై అప్రమత్తంగా ఉన్నట్టు తెలుస్తోంది. అదే.. ఆపరేషన్ వైసీపీ అంటున్నారు. పార్టీ పగ్గాలను ఒక %-%కీలక వ్యక్తి%-%కి అప్పగించడంతోపాటు.. పార్టీ తరఫున ప్రచారం చేసేందు కు.. ప్రజల్లోకి వెళ్లేందుకు కూడా.. ఒక %-%టీం%-%ను కూడా జగన్ రెడీచేసుకున్నట్టు సమాచారం. అంతేకాదు.. ఇప్పటికే ఆయనకు దూరమైన ఐప్యాక్‌ను కూడా చేరువ చేసుకుంటున్నట్టు తెలిసింది. గతంలో కొందరు ఆయనకు దూరమైనా.. ఇప్పుడు చేరువ చేసుకునేందుకు జగన్ ప్రయత్నాలు చేస్తున్నారు.అదేవిధంగా ఎంత మంది అరెస్టయినా.. పార్టీని బలోపేతం చేసుకునే %-%మంత్రదండం%-% సంక్షేమ, పథకాల తాలూకు ఎసెన్స్ తగ్గకుండా.. ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు కూడా జగన్ రెడీ అయ్యారని సమాచా రం. ప్రస్తుతం ఆపరేషన్ వైసీపీపై గత రెండు రోజులుగా జగన్ అంతర్గతంగా చర్చించుకుంటున్నారని.. దీనిలో ఒకరిద్దరు ఢిల్లీకి చెందిన నాయకులు(ఓ కీలక పార్టీ అని ప్రచారం జరుగుతోంది.) కూడా ఉన్నార ని.. సమాచారం. అయితే.. అరెస్టు కాకుండా చర్యలు తీసుకునే ప్రయత్నం మంచిదని.. కొందరు చెబుతున్నారు. సో.. మొత్తానికి ఆపరేషన్ వైసీపీ అయితే.. స్టార్ట్ అయింది. ఇది ఎలాంటి మలుపు తీసుకుంటుంది. ఏమేరకు వైసీపీకి మేలు చేస్తుంది? అనేది చూడాలి.


## నాలుగు మృతదేహాలు లభ్యం..కొనసాగుతున్న గాలింపులు

**అంబేద్కర్ కోనసీమ, మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ముమ్మిడివరం (మం) కమినిలంక వద్ద సోమవారం న్న గోదావరిలో గల్లంతైన 8 మంది యువకుల్లో మరో ముగ్గురి మృతదేహాలు లభ్యం అయ్యాయి. ఇప్పటివరకు నలుగురు మృతదేహాలు వెలికితీసారు. మంగళవారం ఉదయం రాజేష్, తర్వాత మహేష్ , క్రాంతి, పాల్ నలుగురి మృతదేహాలు లభ్యం అయ్యాయి. మిగిలిన నలుగురి కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, పోలీసులు, స్థానికులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

## జగన్ ఒక చచ్చిన పాము

**అనంతపురం, మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి):** జగన్మోహన్ రెడ్డి మాకు కౌంట్ కూడా కాదని అతను ఒక చచ్చిన పాము అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కామెంట్ చేశారు. నేటి నుంచి కడప వేదికగా జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి ఆయన భారీ కాన్వాయతో బయలుదేరారు. అర్బన్ టిడిపి కార్యాలయం నుంచి ఈ ర్యాలీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో కరోనా, ఇతర పరిస్థితులను దృష్ట్యా తాము మహానాడును ఘనంగా నిర్వహించలేకపోయామన్నారు. ఈసారి జగన్ రెడ్డి ఇలాకాలో భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు ఎప్పటికీ తమ ప్రభుత్వం చేయదని ఆయన స్పష్టం చేశారు. గతంలో సభలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలంటే పరదాలు కట్టడం, చెట్లు కొట్టడం వంటివి చేసేవారని.. అలాంటి అవసరం తమకు లేదన్నారు. మేము ఏ కార్యక్రమం చేసినా బహిరంగంగా ప్రజల మధ్యనే చేస్తున్నామన్నారు. జగన్ రెడ్డిని టార్గెట్ చేయాల్సిన అవసరం తమకు లేదని ఆయనకంత స్థాయి కూడా లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## జేజప్ప హితవు



ఎదుటివాని బ్రతుకులో
వెదకరాదు తప్పులు
పచ్చని కాపురంలో
పోయరాదు నిప్పులు
ఆశ్రయించిన వారికి
పొడవకు వెన్నుపోటు
అన్నిట్లో దూరితే
తప్పదు భంగపాటు
మితిలేని వెటకారం,
చెరుపు అహంకారం
అపాయం అపకారం
ఉన్నతం ఉపకారం

పనికిరాని అలవాట్లు
మిక్కిలి ప్రమాదకరం
జీవితాన చీకట్లు
తెచ్చునోయి వాస్తవం
పొరుగువారి జోలికి
పోరాదు పదే పదే
నిన్ను నీవు దిద్దుకో
మంచిది అదే అదే

**గద్వాల సోమన్న**
,సెల్:9866414580

## చెస్ క్రీడాకారుడు శౌర్యను అభినందించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ పశ్చిమ మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరానికి చెందిన చెస్ క్రీడాకారుడు కొండ్రు శౌర్య చెస్ పోటీల్లో మరిన్ని విజయాలు సాధించి నగరానికి, రాష్ట్రానికి మరింతగా మంచిపేరు తీసుకురావాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.సోమవారం ఉదయం పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో కరెన్సీనగర్‌కు చెందిన చెస్ క్రీడాకారుడు కొండ్రు శౌర్యను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అభినందించారు. శౌర్యకు చెస్ లో శిక్షణిచ్చిన ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీకి చెందిన వి.ఆర్.బొబ్బాను కూడ ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదిన పల్నాడులో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండర్%-%11 బాలుర చెస్ టోర్నమెంట్‌లో కొండ్రు శౌర్య బంగారు పతకం గెలుచుకోవడం అభినందనీయమన్నారు. ఈ పోటిల్లో 7 ఆటల్లో 6.1.2 పాయింట్లను శౌర్య సాధించారని చెప్పారు. ఆగస్టు 2 నుంచి 8వ తేది వరకు మహారాష్ట్రలో జరుగునున్న అండర్%-%11 నేషనల్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలలో శౌర్య మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించనున్నాడని, ఈ పోటిల్లో కూడా శౌర్య మంచి ప్రతిభ చూపి, పతకాలు సాధించి మన రాష్ట్రానికి గొప్ప పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆకాంక్షించారు. క్రీడారంగానికి కూటమి



ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిచ్చి క్రీడాకారులను ప్రొత్సహిస్తోందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ గుర్తుచేశారు. శౌర్య కోచ్ అయిన వి.ఆర్.బొబ్బా, రచన బొబ్బాలతో పాటుగా శౌర్య తల్లిదండ్రులు పూర్ణచంద్రరావు, పావని ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌ను కలిసినవారిలో ఉన్నారు.

## జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించిన కలెక్టర్ డీకే బాలాజీ.

**మచిలీపట్నం మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెలాఖరికి జిల్లాలోని 6 స్టాక్ పాయింట్లలో 8 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను నిల్వచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. స్టాక్ యార్డ్ వద్ద ప్రజలు ఇసుక కొనుగోలు చేయుటకు వీలుగా కలెక్టర్ అధికారులతో చర్చించి ధరలు నిర్ధారించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వచ్చే వర్షాకాలానికి ప్రజల అవసరాల కోసం 8 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను ఎంపిక చేసిన 6 స్టాక్ పాయింట్లలో నిల్వ చేయాలనేది లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా 6 స్టాక్ పాయింట్లలో చోడవరం, నార్త్ వల్లూరు, పడమటలంక, రొయ్యూరు, రొయ్యూరు సెమీ మేకనైజేడు, శ్రీకాకుళం స్టాక్ పాయింట్ల వద్ద ఇప్పటికే 6,15,987 మెట్రిక్ టన్నులను ప్రజలకు అందుబాటులో సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ఈ నెలాఖరికి 8 లక్షల మెట్రిక్ టన్నుల పూర్తిస్థాయి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. మెట్రిక్ టన్ను ఇసుక 155 రూపాయలుగా నిర్ధారించామని ప్రజలు ఎవరైనా సరే ఆ ప్రకారం పైకం చెల్లించి ఇసుకను తమ ఇంటి అవసరాలకు తీసుకొని వెళ్ళవచ్చన్నారు.సంయుక్త కలెక్టర్ నేతృత్వంలో గనులు, పోలీసు,జలవనరుల శాఖ అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నామని, ఆ కమిటీ ఈనెల 31వ తేదీన



అన్ని స్టాక్ యార్డులను తనిఖీ చేసి అక్కడ భౌతికంగాఎంత ఇసుక నిల్వ ఉన్నదో వివరాలు సేకరించి నివేదిక అందజేయాలన్నారు. అంతేకాకుండా ఇసుక స్టాక్ యార్డులను యార్డులనులను తరచూ పోలీస్ వారు తనిఖీ చేసి బీట్ పుస్తకంలో సంతకం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి సత్యనారాయణ, గనులు భూగర్భవనరులు శ్రీనివాస్ కుమార్, ఏజీ కొండారెడ్డి, భూగర్భ జల శాఖ ఏడి జయవర్ధన్, ఆర్టీవో శ్రీనివాస్ రావు, జలవనరుల శాఖ కేసీ డివిజన్ ఈఈ రవి కిరణ్, జీఎస్టీ సహాయ కమిషనర్ వెంకటేశ్వరరావు, డిఎస్పి సిహెచ్ రాజా తదితర అధికారులు పాల్గొన్నారు.

## మంగళవారం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో పోటెత్తిన భక్తులు





**విజయవాడ పశ్చిమ మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై మంగళవారం జగన్మాత సన్నిధిలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది.ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత శ్రీ కనక దుర్గమ్మ వారి దర్శనం కోసం మంగళవారం ఆపై అమావాస్యను పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. అమ్మవారి సన్నిధిలో నిర్వహించినచండీ హెూమంలో భక్తులు పాల్గొన్నారు.రాహువును నియంత్రించే అధి దేవత అయిన శ్రీ దుర్గమ్మను వేడుకోవడానికి మంగళవారం సాయంత్రం రాహు కాలం సమయంలో పలు ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి,అమ్మవారిని



దర్శించుకుని రాహు కాల పూజల్లో పాల్గొన్నారు.మహిమాన్విత ఇంద్రకీలాద్రిని పరిశుభ్రతగా ఉంచేందుకు గానూ పారిశుద్యం మెరుగు పర్చేందుకు, ఉచితంగా అవకాశం కల్పించినా, భక్తులు పాదరక్షలు ఎక్కడ బడితే అక్కడ విడిచి పెడుతుండటంతో ఆ సమస్య పరిష్కారంకి తగు సూచనలు ఇవ్వవలసినదిగా ఆలయ కార్యనిర్వహణాధికారి వీ. కే.శీనానాయక్ ఈరోజు ఒక కమిటీ నియమించారు.ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కెవి ఎస్ ఆర్ కోటేశ్వరరావు,డీ. ఈఈ వి. రవీంద్రనాథ్ ఠాగూర్,ఏ ఈవో ఎన్. రమేష్ బాబు, సూపరెండెంట్ సి హెచ్ వి. నరసింహరాజు తదితరులు భక్తుల చౌకర్యాలు పర్యవేక్షించారు.

## ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ



**విజయవాడ పశ్చిమ, మే 27,(వార్తా ప్రభ ప్రతినిధి):** మండుతున్న ఎండల దృష్ట్యా ప్రయాణికులకు చల్లటి ఉచిత మజ్జిగను అందించాలనే లక్ష్యంతో వన్ టౌన్ లోని రద్దీ ప్రాంతాల్లో ఉచిత మజ్జిగను పంపిణీ చేస్తున్నామని కృష్ణ డిస్ట్రిక్ట్ ఫార్మ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. రవీంద్రనాథ్ రెడ్డి చెప్పారు. మంగళవారం వన్ టౌన్ లోని స్టీల్ ప్యాలెస్ వద్ద ప్రజలకు ఉచిత మజ్జిగను అందజేశారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ఆరు రోజులుగా కీలకమైన ప్రాంతాల్లో తమ అసోసియేషన్ పరంగా ప్రజలకు చల్లటి మజ్జిగ పంపిణీ చేస్తున్నామని వివరించారు. సామాజిక సేవా దృక్పథంతో అసోసియేషన్ పరంగా ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వందలాది మందికి ఉచితంగా మజ్జిగను అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ డివి. నారాయణ, ట్రెజరర్ పి. నిఖిల్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా సంబరాలను విజయవంతం చేయండి

### 29న 26 పంచాయతీల్లో యోగా సంబరాలు జరగాలి...చేజర్ల ఎంపీడీఓ




**చేజర్ల మే 27 (వార్తాప్రభ)** మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు మరియు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వార్డు సభ్యులు గ్రామస్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది మరియు ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో ఈ నెల 29న అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఆయా పంచాయతీల పరిధిలో జిల్లా పరిషత్ వారి ఆదేశములకు మేరకు నిర్వహించాలని చేజర్ల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి తెలియజేశారు.26 గ్రామ పంచాయతీలలో జరిగే ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమానికి ప్రజలు భాగస్వామ్యం అయ్యేలా చూసుకొని సంబంధిత ఫోటోలు యోగాంధ్ర వెబ్సైట్లో పొందుపరచాలని పేర్కొన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవమునకు ప్రత్యేక అధికారులను మండలాధికారులుగా ఉన్న వారిని నియమించడం జరిగిందని వారు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

## సుజనా చౌదరి ను పరామర్శించిన మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి



**విజయవాడ పశ్చిమ మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ( సుజనా చౌదరి) ను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల సుజనా చౌదరి లండన్ లో జరిగిన ఓ ప్రమాదంలో గాయపడగా శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లోనీ తమ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో సుజనా చౌదరి ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్యం గురించినల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు.నిరంతరం ప్రజాక్షేమాన్ని కాంక్షించే సుజనా చౌదరి అతి త్వరగా కోలుకొని తిరిగి ప్రజా సేవకు పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు.

## పితామహుని వర్ధంతి తలంపుగా పండ్లు పంపిణీ చేసిన తనయుడు



**గుంటూరు మే 27 ( వార్తాప్రభ ప్రతినిధి ) :-** గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కె. ప్రసాద్ తన తండ్రి బాలయ్య పదకొండవ వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు వెస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బ్రాడీపేటలో ఉన్న " నిర్మల్ హృదయ్ " అనాధాశ్రములో ఉన్న శతాధిక వయస్సులకు పండ్లు పంపిణీ చేసి తన పితృ ఋణాన్ని సద్గుణంతో పంచుకున్నారు.

## ఇక ప్రతిరోజూ బీజేపీ జిల్లా కార్యాలయంలో యోగా శిక్షణ



**విజయవాడ పశ్చిమ మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారతీయజనతాపార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు శ్రీ అడ్డూరి శ్రీరామ్ ఆధ్వర్యంలో జూన్ 21 జూన్ 2025 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా శిక్షణ మరియు సాధన తరగతులు మంగళవారం నుండి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ప్రారంభించారు. యోగా గురువు శ్రీమతి ఎం.వి.కె పద్మజ (కృష్ణాజిల్లా పతాంజలి అధ్యక్షురాలు) పర్యవేక్షణలో యోగ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ యోగా తరగతులు ఈ నెల 27 వచ్చే నెల నుండి 20 వరకు ఉదయం 6 గంటల నుండి 7:15ని వరకు బిజెపి రాష్ట్ర కార్యాలయం లో జరుగుతాయని , భారతీయజనతాపార్టీ నాయకులు ,కార్యకర్తలు ఈ యోగా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని,యోగా అంటేశ్వాస మీద ధ్యాస నీకై నీవు చేసే అన్వేషణ... మానసిక ప్రశాంతతకు నెలవు ఎంతటి క్లిష్టమైన పరిస్థితి ఎదురైనా తట్టుకునే ఆత్మస్థైర్యం నీ సొంతం అని ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజి బిజెపి సీనియర్ నాయకులు నడింపల్లి ప్రభుకుమార్,అవ్వారు బుల్లబ్బాయి,గోపాలకృష్ణ,రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం భూములకు బహిరంగ వేలంలో ఆదాయం

**మచిలీపట్నం మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లా గూడూరు మండలంలో గల వివిధ దేవాలయముల మాగాణి భూముల కౌలుకు బహిరంగ వేలం ప్రకటించారు. మంగళవారం దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ వేలం పాటలలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం పేరిట రాయవరంలో 20.11 ఎకరాల భూములకు 5.32 లక్షలు, వెంకమ్మ పేరంటాల అమ్మవారు దేవాలయం పేరిట గూడూరు గ్రామంలో ఉన్న 6.5 ఎకరాల భూములకు 1.12 లక్షలు, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ముక్కొల్లు గ్రామంలో ఉన్న 23.29 ఎకరాల భూములకు 7.15 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణ శాఖ అధికారి టీ వి వి మోహన్ రావు తెలిపారు.

# యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం - జిల్లా కలెక్టర్

జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో యోగాంధ్ర ర్యాలీ, మానవహారం.

**మచిలీపట్నం మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని, ప్రతి ఒక్కరూ యోగాను జీవనశైలిలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. యోగాంధ్ర %-%2025 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ వారి నేతృత్వంలో మచిలీపట్నం నగరంలోని జిల్లా పరిషత్ సర్కిల్ నుండి సాయిబాబా గుడి వరకు పెద్ద ఎత్తున యోగాంధ్ర సామూహిక ర్యాలీ చేద్దాం చేద్దాం యోగా చేద్దాం, సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే, యోగాతో ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ నిర్మిద్దాం, వంటి పలు యోగా నినాదాలతో ప్లకార్డులు పట్టుకొని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, కృష్ణా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కే రాంజీ, అధికారులు, ఉద్యోగులు, యోగ గురువులు శిక్షకులు తదితరులతో కలిసి పాల్గొన్నారు. ర్యాలీ, మానవహారం నిర్వహించి ప్రాణం ఉన్నంతవరకు ప్రాణాయామం చేద్దాం .. అవయవాలు ఉన్నంతవరకు ఆసనాలు వేద్దాం.. అంటూ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రదర్శనలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాష్ట్ర ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉంచేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, యోగ సాధన ద్వారా మంచి ఆరోగ్యం పెంపొందించడం, తద్వారా ఆరోగ్యంపై ప్రజలు పెట్టే ఖర్చును తగ్గించడంతోపాటు, ప్రజారోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టే ఖర్చులు



తగ్గించి అభివృద్ధిని సాధించటం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు నుంచి యోగ సాధన చేయటం ప్రారంభించానని, నేటి వరకు దానిని కొనసాగిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నానని తన వ్యక్తిగత అనుభవాన్ని ఆయన ఈ సందర్భంగా పంచుకున్నారు.జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ యోగా విశిష్టతను ప్రజలందరికీ తెలియజేసేందుకు యోగాంధ్ర %-%2025 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. యోగ ప్రక్రియ అనేది భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన ఒక గొప్ప వరం అని పేర్కొన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా యోగా సాధన ద్వారా మంచి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, ప్రతిరోజూ సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం చేసి పని ఒత్తిడిని అధిగమిస్తానని ఆయన తన స్వానుభవాన్ని పంచుకున్నారు. ప్రజలు యోగా విశిష్టతను గుర్తించి ప్రయోజనం పొందాలని ఆయన సూచించారు. కృష్ణా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కే రాంజీ మాట్లాడుతూ సమాజంలోని యువత యోగ సాధన పట్ల మక్కువ పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాను సాధన చేయవచ్చని, తల్లితండ్రులు గురువులు తమ పిల్లలను యోగా వైపు ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, అదనపు ఎస్పీ సత్యనారాయణ, బందరు ఆర్డీవో కే స్వాతి, జడ్పీ ఇన్చార్జి సీఈవో ఆనంద్ కుమార్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీ లక్ష్మి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఉషా, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జిల్లా ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ జావేద్ ఖాన్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి చిన నరసింహులు, హౌసింగ్ పీడీ వెంకటరావు, డిటిడబ్ల్యూఓ ఫణి ధూర్జటి, ఆర్ ఐ ఓ సాల్మన్ రాజు, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, సమాచార శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్, ఆర్టీసీ డిఎం పెద్దిరాజు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, ఐ ఆర్ సి ఎస్ కార్యదర్శి డాక్టర్ శంకర్నాథ్ తదితర జిల్లా అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, యోగా గురువులు చింతయ్య, రమేష్, శిక్షకులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఆయుష్ డాక్టర్లు, ఐ ఆర్ సి ఎస్ వాలంటీర్లు, క్రీడా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు ఎప్పటికీ అమలు చేస్తారో తెలపాలి.

**40,41,42 సీపీఐ డివిజన్ శాఖా మహాసభలలో కార్యదర్శివర్గ సభ్యులు లంక దుర్గారావు.**





**విజయవాడ పశ్చిమ మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత ఎన్నికలలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ఎన్నికలలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంవత్సరం కావస్తున్నా కానీ ఇంతవరకు పూర్తిగా ఆ హామీలు అమలు చేయలేకపోవడం రాష్ట్ర ప్రజలను మోసం చేసినట్లేనని సిపిఐ నగర్ కార్యదర్శి వర్గ సభ్యులు లంక దుర్గారావు అన్నారు. మంగళవారం ఉదయం స్వాతి సెంటర్ వద్ద ఉన్న సిపిఐ కార్యాలయం అమర్ భవన్ లో 40, 41, 42 డివిజన్ ల సిపిఐ రెండవ మహాసభ జరిగింది. రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తానని ఇంతవరకు కల్పించలేదని అన్నారు. తల్లికి దీవెన పేరుతో విద్యార్థుల తల్లికి చేయూతనందిస్తామని విస్మరించారని అన్నారు. ప్రతి ఇంట్లో ఉన్న మహిళలకు నెలకు 1500 రూపాయలు జమ చేస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారని విమర్శించారు. అధికారంలోకి వచ్చే సంవత్సరం పైగా అయినా గాని పథకాల అమలు పూసే లేకపోవడం దారుణమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం హామీల అమలులో చూపిస్తున్న శ్రద్ధ అని ప్రజలంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శిలు లంక దుర్గారావు, నక్కా వీరభద్ర రావు, కార్యదర్శి వర్గ సభ్యురాలు పంచదార దుర్గమ్మ, కార్యవర్గ సభ్యులు బుద్దె రాజా, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఎస్. కె. నజీర్, డివిజన్ పార్టీ కార్యదర్శి టి పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా సీనియర్ నాయకులు ఎం సుబ్బరాయుడు సిపిఐ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహాసభ నూతన కమిటీని ఎన్నుకున్నది. నూతనంగా కార్యదర్శిగా టి. పూర్ణయ్య, సహాయ కార్యదర్శిగా బాపనపల్లి రవి, కమిటీ సభ్యులుగా ఆర్. ఓంజార్, ఎం దేవయ్య, అప్పలరాజు, పద్మజ, ప్రమీల మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

## 'మ్యాట్ ల్యాబ్' తో విస్తృత ప్రయోజనాలు





**విజయవాడ పశ్చిమ, మే 27:(వార్తా ప్రభ ప్రతినిధి)**అధునాతన సిగ్నల్ ప్రాసెసింగ్, కంట్రోల్ సిస్టమ్ తయారీతో సహా ఆటోమేషన్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఏరోనాటిక్స్ రంగాలతో అనేక అప్లికేషన్ల అభివృద్ధిలో 'మ్యాట్ ల్యాబ్' కీలకపాత్ర పోషిస్తుందని ప్రముఖ గణిత విద్యావేత్త, అమృత విశ్వమహావిద్యాలయం గణిత విభాగాధిపతి డాక్టర్ టి. శ్రీనివాస రావు అన్నారు. కె.బి.ఎన్. కళాశాల గణితం మరియు సాంఖ్యక శాస్త్ర విభాగం, రీసెర్చ్ సెల్ సంయుక్త నిర్వహణలో మంగళవారం ఫ్యాకల్టీ డవలప్మెంట్ ప్రోగ్రాం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ మ్యాట్ ల్యాబ్ అత్యంత ఆధునికమైన ప్రోగ్రామింగ్ భాష అని, న్యూమరికల్ కంప్యూటింగ్ కోసం దీన్ని అభివృద్ధి చేసారని చెప్పారు. గణిత నమూనాలు రూపొందించడం, డేటా విశ్లేషణ మరియు ఇంటర్ప్రెటేషన్, పరిశోధనలకు అవసరమైన సిమ్యులేషన్, టెస్టింగ్ రంగాలు 'మ్యాట్ ల్యాబ్' ఉపయోగించడం ద్వారా అత్యంత అభివృద్ధి చెందాయన్నారు. విద్యార్థుల్లో పరిశోధన నైపుణ్యాలు పెంచి, గణితం పట్ల ఆసక్తి పెంచటానికి మ్యాట్ ల్యాబ్ ఉపయోగిస్తుందన్నారు. గణిత గణనలను వేగంగా, కచ్చితంగా నిర్వహించటం మ్యాట్ ల్యాబ్ ద్వారా సాధ్యమవుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ గణితశాస్త్ర అనువర్తనం లేని రంగం ఏదీ ఉండదని, గణిత పరిశోధనల ద్వారా ఉపాధ్యాయులు మరింత ఉన్నతంగా బోధించడం సాధ్యమవుతుందన్నారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ నగరంలో వీధి వీధి శుభ్రం చేసేవారు వీధిపాలేనా....

**నగరవ్యాప్తంగా పర్యటించి సమస్యలు స్వయంగా తెలుసుకొంటున్న విఎంసీ కమిషనర్**

**46 వ, డివిజనులో పారిశుద్ధ్య కార్మికుల మస్తరు కూడా రోడ్డుపై నేనా**



**విజయవాడ పశ్చిమ మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలో వీధి వీధుల్లో తిరుగుతూ చెత్తా చెదారం ఎత్తి శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల మస్తరు కూడా వీధి పాలవ్వడం దయనీయ పరిస్థితే... నగర వాసులు అందరూ దుప్పటి ముసుగేసుకొని వెచ్చని గదుల్లో గాఢ నిద్ర పోతున్న సమయంలో విజయవాడ నగరంలో పారిశుద్ధ్య కార్మికులు చీపుర్లు పట్టుకుని రోడ్డు ఎక్కుతున్నారు. విరామం లేకుండా నిరంతరం పాటు పడుతూ రోడ్డుపై చెత్తా చెదారం ఏరేస్తున్నారు.అలాంటి వారి హాజరు( మస్తరు)కి ప్రతి డివిజన్లో కార్యాలయాలు ఉంటాయి. కానీ 46 వ,డివిజనులో కోట్లాది రూపాయలు కేటాయించి కలరా ఆసుపత్రి ప్రాంగణంలో ఆధునిక చౌకర్యాలతో నూతన భవన సముదాయం నిర్మించారు. విఎంసీ లో సర్కిల్ వన్ పరిధిలో అన్ని విభాగాలకు ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేశారు. కొన్ని కార్యాలయాలు ఖాళీ గా ఉన్నాయి. ఐనా కేవలం 46 వ,డివిజనులోని శ శానిటరీ సిబ్బందికి మాత్రం ""మస్తరుకి"" గూడు లేకుండా ఇబ్బందులు పడుతున్నారు. కలరా ఆసుపత్రి ఎదుట రోడ్డుపైనే నిలబడి మస్తరు వేస్తున్నారు. అయ్యా....మున్సిపల్ కమిషనర్ గారూ మీరు చొరవ తీసుకుని తమకు ఓ కార్యాలయం ఏర్పాటు చేయాలని పారిశుద్ధ్య కార్మికులు కోరుతున్నారు.

## కైకలూరులో పంట కాలువ ప్రక్కన జిప్లస్ భవనం నిర్మాణం.

**భద్రతా ప్రమాణాలకు విఘాతం, స్థానికుల ఆందోళన**



**కైకలూరు మే 27(వార్తా ప్రభ)** కైకలూరు పట్టణంలోని పంట కాలవ పక్కనే జి (+ఠ5) అంతస్థుల భవనం అనుమ తుల్లే కుండానే నిర్మాణంలో ఉండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. స్థానికంగా బ్రహ్మంగారి వీధిలో లోని మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ ఇంటి ఎదురుగా ఈ కట్టడాన్ని నిర్మిస్తున్నా, సంబంధిత పట్టణ పాలనాధికారుల నుంచి నిర్మాణ అనుమతులు పొందినట్టు, ఎలాంటి ఆధారాలు లేవని సమాచారం. భవనం నిర్మాణం ప్రస్తుతం ఐదవ అంతస్తు వరకు కొనసాగుతుండగా, మౌలిక భద్రతా ప్రమాణాలు పాటించకుండానే నిర్మాణం, జరగడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పంటకాలవకు అతి సమీపంలో జరుగుతున్న ఈ నిర్మాణం, వర్షాకాలంలో నీటి ప్రవాహం వలన ఎంత పెద్ద బిల్డింగుకు ప్రమాదం ఉందని నీటిపారుదల శాఖ వర్గాలు హెచ్చరిస్తున్నాయి."ఇలాంటి అక్రమ కట్టడాలు పర్యావరణానికి హానికరం. చుట్టుపక్కల ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న అధికారుల మౌనంతో అలాంటి నిర్మాణాలకు ప్రోత్సాహం లభిస్తోంది," అని ఒక స్థానిక నివాసితులు పేర్కొన్నారు.

## వర్షపు నీరు మళ్లించేందుకు నిర్మిస్తున్న డ్రైన్ పనులు త్వరగా పూర్తి చేయండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం ఆదేశాలు**





**విజయవాడ పశ్చిమ మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వర్షపు నీరు మళ్లించేందుకు నిర్మిస్తున్న డ్రైన్ పనులు త్వరగా పూర్తి చెయ్యాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఎంజీ రోడ్, కృష్ణవేణి స్కూల్ రోడ్డు, పటమట, రాణి గారి తోట, కృష్ణలంక వారధి, ప్రాంతాలని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పటమట నిర్మలా కాన్వెంట్ వద్ద తరచుగా వర్షపు నీటి నిలువలు ఏర్పడటం గమనించి వాటిని మళ్లించేందుకు కృష్ణవేణి స్కూల్ రోడ్డు వద్ద డ్రైన్ నిర్మాణ పనులను చేపట్టిన సందర్భంగా ఆ పనులను క్షేత్రస్థాయిలో కమిషనర్ ధ్యానచంద్ర పరిశీలించారు. డ్రైన్ నిర్మాణ పనులలో పురోగతి లేకపోవడం గమనించి, అడ్డొచ్చిన విధ్యుత్ స్తంబాలను తొలగించేటట్టు చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా ఏపీ సీపీడీసీఎల్ వారి సమన్వయం తో డ్రైన్ నిర్మాణంలో ఎటువంటి అడ్డంకులు లేకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి రాణి తోట కృష్ణలంక వద్ద గల అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. ఆహార నాణ్యతలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, త్రాగునీటి, వాడుక నీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని, పైప్ లీకేజీలు ఎక్కడ ఉండరాదని, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి జాప్యం వహించరాదని, అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్లు ప్రతిరోజు అన్న క్యాంటీన్లో పరిశీలించి ఎటువంటి మరమ్మతులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. యం జి రోడ్డు, కనకదుర్గ వారధి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని నగరం సుందరంగా పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కే. షమ్మీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్ పాల్గొన్నారు.

## ఆసుపత్రి సూపర్డెంట్ కి వినతి పత్రం అందించిన బీసీ సంఘం



**మచిలీపట్నం మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం సర్వజన ఆస్పత్రి లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది స్థానికంగా నివాసం ఉండే విధంగా చర్యలు తీసుకొని, తద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చేయాలని ఆస్పత్రి సూపర్ఇంటెండెంట్ ఆశాలత ను కృష్ణాజిల్లా బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం కోరారు. అనంతరం సుబ్రమణ్యం మాట్లాడుతూ రోగులకు వైద్య సేవలు అందించవలసిన ప్రొఫెసర్లు, వైద్యులు, స్టాఫ్ నర్స్ లు స్థానికంగా నివాసం ఉండకపోవడంతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందట్లేదని అభిప్రాయపడ్డారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో కాకుండా,వేరే ఊర్లు, జిల్లాల్లో నివాసం ఉండడం చేత అత్యవసర సమయాల్లో రోగులకు అందుబాటులో లేకుండా, ఎక్కువ శాతం కేసులు విజయవాడకు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి వైద్య సేవలు అందించవలసిన సంబంధిత సిబ్బంది మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో నే నివాసం ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించవలసిందిగా కోరుతూ ఆస్పత్రి సూపరింటెండెంట్, డిప్యూటీ సూపర్ ఇంటెండెంట్ శ్రీనివాస్, ఆర్.ఎం.ఓ నిరంజన్ ల కు మంగళవారం వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీ.సీ నాయకులు ఎం. అన్సారి, చేబోయిన కోటేశ్వరరావు, బోయిన రమేష్, పెద్ది బోయిన సాంబ, ఎం.పవన్, ఎస్సీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## కూచిపూడి నృత్య ప్రదర్శనలో కొండపల్లి బాలికకు తృతీయ బహుమతి



**ఇబ్రహీంపట్నం,మే27(వార్తా ప్రభ ప్రతినిధి):** 2025 కళా నిలయం 40వ జాతీయస్థాయి నవరస శాస్త్రీయ జానపద సంగీత నాట్య కళారూపాల పోటీలలో చిలకలూరిపేట పల్నాడు జిల్లాలో నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయం కు చెందిన సంపసాల శ్రావ్య జాతీయ కూచిపూడి నృత్య ప్రదర్శనలో తృతీయ బహుమతి సాధించింది.శ్రావ్యవాగ్దేవి కూచిపూడి నృత్యాలయంగురువులు సప్పా శివకుమార్ శిష్యురాలు. ఈ సందర్భంగా కొండపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీ పద్మలత పాఠశాలలో 7 వ తరగతి విద్యార్థినికు బహుమతి రావటంతో హర్షం వ్యక్తం చేశారు. కుమారి శ్రావ్య ప్రతిభ పాటవాలను ప్రశంసిస్తూ ఆశీర్వదించారు.

## చిట్టినగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు అధికారులకు ఆహ్వానం



**విజయవాడ పశ్చిమ, మే 27, (వార్తా ప్రభ ప్రతినిధి):** విజయవాడ చిట్టి నగర్ లో కొలువై ఉన్న శ్రీ నగరాల శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొవా లని కోరుతూ ఆంధ్రప్రదేశ్ స్పెషల్ సెక్రటరీ రెవిన్యూ శాఖ ఆర్ పి.సిసోడియా ,న్యాయ శాసన వ్యవహారములు , న్యాయ పాలన ప్రధాన కార్యదర్శి గొట్టాపు ప్రతిభా దేవి లకు ఆహ్వాన పత్రికలను శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ ప్రధాన కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు అందజేశారు. ఈనెల 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు దేవాలయంలో జరుగు బ్రహ్మోత్సవ కార్యక్రమంలో వారిని పాల్గొనాలని ప్రత్యేకముగా ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మరుపిళ్ళ హనుమంతరావు , కోశాధికారి పిళ్ళా శ్రీనివాస్ (అడ్వకేట్), రాంపిళ్ళ శ్రీనివాస్ (మాస్టారు) పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

**ఇబ్రహీంపట్నం, మే 27 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి ఖిల్లా రోడ్డు ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం అన్నదానం చేశారు. విజయనగరం రాజులు ప్రతిష్ఠించిన ఎంతో చరిత్ర కలిగిన ఆలయంలో కమిటీ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామమోహన రావు (గాంధీ), పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఈమని శ్రీను, బాడిశ నాగరాజు, గాదె పూర్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# భూగర్భ డ్రైనేజ్ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు....

**డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ లతో కలిసి శాసనసభ్యులు గాంధీ శంకుస్థాపన**



**శేరిలింగంపల్లి,మే 27 (వార్తాప్రభ):** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రాం నరేష్ నగర్ కాలనీలో రూ. 35 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి( యు జి డి) పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మరియు జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మరియు మా కార్పొరేటర్లు,మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో రాం నరేష్ నగర్ కాలనీలో శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం నాగప్రియ,మేనేజర్ ప్రియాంక నాయకులు కార్యకర్తలు,కాలనీ వాసులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెండింగ్ అంశాల పరిష్కారం**
**ఎంప్లాయ్ వెల్ఫేర్ బోర్డు సమావేశంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్**





**హైదరాబాద్, మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెండింగ్ అంశాలను దశల వారీగా పరిష్కరిస్తామని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని టీజీఎస్ఆర్టీసీ కళాభవన్‌లో రాష్ట్రస్థాయి ఎంప్లాయ్ వెల్ఫేర్ బోర్డు సభ్యులతో యాజమాన్యం మంగళవారం సమావేశమైంది. ఈ సమావేశానికి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ఆయన వెల్ఫేర్ బోర్డు సభ్యుల నుంచి సూచనలు, సలహాలను స్వీకరించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. నిబద్ధతతో పనిచేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి నెల ఒకటో తేదిన జీతాలు చెల్లింపు, 21 శాతం ఫిట్ మెంట్ తో 2017 పీఆర్సీ, 2013 ఆర్పీఎస్ బాండ్ల డబ్బుల విడుదలతో పాటు పెండింగ్ డీఏలను మంజూరు చేసిందని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన 2350 మంది సిబ్బంది కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించామని వివరించారు. మెడికల్ అన్ ఫిట్ అయిన మరో 537 మందికి ఉద్యోగాలిచ్చామని వెల్లడించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఉద్యోగికి హెల్త్ టెస్ట్ లు చేశామని, ఫలితంగా 726 మంది ఉద్యోగులకు, 184 మంది ఉద్యోగుల జీవిత భాగస్వామ్యులను ప్రాణాప్రాయం నుంచి సంస్థ కాపాడిందని గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం అమలుతో సిబ్బందిలో పెరిగిన పనిభారాన్ని తగ్గించేందుకు తాత్కాలికంగా డ్రైవర్, కండక్టర్ పోస్టులకు నియామకాలు చేపడుతుంటే.. కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఆర్టీసీలో 3036 రెగ్యూలర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, సాంకేతిక కారణాల వల్ల నియామక ప్రక్రియలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ నియమాకాలు కచ్చితంగా జరుగుతాయని, అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. తమ మనుగడ కోసం ఐదారు నెలలుగా కొందరు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నా.. ఉద్యోగులు ఎంతో సమయమనంతో ఉన్నారని చెప్పారు. ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొనుగోలు చేసేలా అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. యాజమాన్యం తీసుకునే నిర్ణయాల వెనుక ఉద్యోగుల, సంస్థ ప్రయోజనాలే ఉంటాయో తప్ప.. ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలు ఉండవని అన్నారు. ప్రతి నిర్ణయం చాలా పారదర్శకంగానూ, సంస్థ నియమ నిబంధనలకు లోబడే ఉంటుందని వివరించారు. యాజమాన్యానికి, సిబ్బందికి వెల్ఫేర్ బోర్డు సభ్యులు అనుసంధానకర్తల్లాగా పనిచేయాలని సూచించారు. ప్రతి సమస్యను పై అధికారుల దృష్టికి స్వేచ్ఛగా తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో వెల్ఫేర్ బోర్డు సభ్యులు ఇచ్చిన విలువైన సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, ఖుస్రోషా ఖాన్, సోలోమన్, వెంకన్న, రాజశేఖర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్పతో పాటు హెచ్వోడీలు, తదితరులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

***సైబర్ నేరాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలి***
***వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్***

**జగిత్యాల, మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి):**విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.మంగళవారం వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు..ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్,5 ఎస్ అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.

# నకిలీ మందుతో చేప పిల్లల మరణం - రూ. 2.30 లక్షల సెటిల్మెంట్

***నకిలీ మందులు అమ్మకుండా***
***ఏ టు జెడ్ షాప్ పై చర్యలు తీసుకోవాలన్న బాధితుడు.***






**కైకలూరు మే 27 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరులో నకిలీ మందు కారణంగా చేప పిల్లలు మృతి చెందిన ఘటన కలకలం రేపుతోంది. స్థానిక మండవల్లి మండలం, లోకుమూడి గ్రామానికి చెందిన కిరణకుమార్ అనే రైతు చేప పెంపకానికి అవసరమైన ఔషధాన్ని ఏ టు జెడ్ ఆక్వా షాప్ నుండి కొనుగోలు చేశాడు.మందు వాడిన కొద్దిసేపటికే చేప పిల్లలు పెద్దఎత్తున మృతి చెందాయి. శాట్లు, ఆక్సిజన్ స్థాయిలు పరిశీలించగా, సమస్య మందులోనే ఉందని స్పష్టమైంది.ఈ ప్రమాదంలో రైతుకు సుమారు రూ. 8 లక్షలు నష్టం వాటిల్లింది. దీంతో బాధితుడు షాప్ యజమానులను ప్రశ్నించగా, మొదట వారు నిరాకరించినప్పటికీ, బాధితుడు షాపు ముందు చనిపోయిన చేప పిల్లలను పోసి ధర్నాకు దిగగా, చివరికి మాట్లాడించి రూ. 2,30,000 పరిహారం సెటిల్మెంట్ గా ఇచ్చినట్లు సమాచారం.ఈ సంఘటన నేపథ్యంలో ఆక్వా మందుల నాణ్యతపై మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తీరు చూసి చూడనట్లు గా ఉండటం వల్ల ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని వారు విమర్శిస్తున్నారు.సంబంధిత శాఖ అధికారులు, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఆక్వా మందులపై కఠినంగా పరిశీలనలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# తెలుగుప్రజల భవిష్యత్ కోసం ఆరు శాసనాలు!

**● కాలానుగుణంగా పార్టీలో విధానపరమైన మార్పులు ● 43ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూశాం! ● అధికారంతో సంబంధం లేకుండా సేవ చేస్తూనే ఉన్నాం ● తెలుగుజాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ మన తెలుగుదేశం ● ఎన్ని ఇబ్బందులున్నా సూపర్ - 6 అమలులో ముందుకే! ● కడప మహానాడు వేదికపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్**



**కడప, మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాలం మారుతోంది... ప్రజల అవసరాలు మారుతున్నాయి... వారి ఆలోచన విధానం కూడా మారుతోంది... పార్టీ మూల సిద్దాంతం స్ఫూర్తితో ప్రస్తుత ప్రజా అవసరాలకు అనుగుణంగా కీలక విధానపరమైన మార్పులు తీసుకురావాలి, ఇందుకోసం ఆరు ధర్మసూత్రాలను తాను ప్రతిపాదిస్తున్నానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. కడప మహానాడు వేదికపై తొలిరోజు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రతినిధుల నుద్దేశించి యువనేత నారా లోకేష్ మాట్లాడుతూ... విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావుగారు పార్టీ పెట్టిన ముహూర్త బలం గొప్పది. తెలుగుదేశం పార్టీ అంటే తెలుగుజాతి ఆత్మగౌరవం. అన్నదాతలకు అండగా నిలిచేందుకు పుట్టింది మన పార్టీ, కార్మికుల కష్టాలు తీర్చేందుకు పెట్టింది మన పార్టీ , పేదవాళ్లకు కనీస అవసరాలైన కడుపు నిండా భోజనం, కట్టుకోవడానికి బట్టలు, ఉండేందుకు పక్కా ఇల్లు ఇవ్వాలన్న ధ్యేయంతో అన్నగారు పార్టీ పెట్టారు. కుల,మత,ప్రాంతీయ అజెండాలతో ఎన్నో పార్టీలు పుట్టినా తెలుగుజాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ మన తెలుగుదేశం.

**ఏ కష్టమొచ్చినా మొదటి స్పందించేది మనమే** 43ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూశాం. మనకు అధికారం కొత్తకాదు... ప్రతిపక్షమూ కొత్తకాదు. అధికారం ఉన్నా లేకపోయినా తెలుగు వారికి కష్టం వస్తే మొదట స్పందించే పార్టీ తెలుగుదేశం. సమాజమే దేవాలయం .. ప్రజలే దేవుళ్ళు అని ఆరోజు అన్నగారు అన్నారు. మన అధినేత చంద్రబాబు గారి దగ్గర నుండి కార్యకర్తల వరకూ అందరం ఏదో ఒక రూపంలో ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నాం.

**మారుతున్న కాలానికి అనుగుణంగా అడుగులు** మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ కూడా అడుగులు వెయ్యాలి, సమకాలీన సమాజంలో వస్తున్న మార్పులపై ఎప్పటికప్పుడు చర్చ జరిగాలి. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. పార్టీని మరో 40 ఏళ్లపాటు నడిపించడానికి అవసరమైన కీలక నిర్ణయాలపై ఈ మహానాడు వేదికగా చర్చించాలి. మార్పు అనేది శాశ్వతంగా ఉంటుందని నమ్మే పార్టీ తెలుగుదేశం.

**ధర్మసూత్రాలతో భవిష్యత్ ప్రణాళికలు**అన్న ఎన్టీఆర్ హయాంలో ఆత్మాభిమానం నినాదం నియంతృత్వాన్ని తరిమేసింది. చంద్రబాబు హయాంలో ఆత్మవిశ్వాసం అనే నినాదం తెలుగు ప్రజల భవిష్యత్తుకు పునాది పడింది. ఇప్పుడు ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ... ప్రజలకు, పార్టీకి, కార్యకర్తలకు మంచి భవిష్యత్తును అందించే లక్ష్యంతో సరికొత్త ప్రణాళికలు రూపొందించాల్సిన సమయం వచ్చింది. ఇందుకోసం ఆరు శాసనాలను ప్రతిపాదిస్తున్నాను. 1) తెలుగుజాతి విశ్వఖ్యాతి: దేశం దేశంలో తెలుగుదేశం వల్లే తెలుగువారికి ప్రత్యేక గౌరవం, గుర్తింపు ఉంది. ఒకనాడు అన్న ఎన్టీఆర్ ను బర్త్ రఫ్ చేస్తే ఢిల్లీ మెడలు వంచి మళ్లీ ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. అదీ తెలుగుజాతి పౌరుషం. తెలుగువారిని ప్రపంచ పటంలో పెట్టింది మన చంద్రన్న. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా తెలుగువారు ప్రపంచంలో నెం. 1 స్థానంలో ఉండాలి. అన్నిరంగాల్లో మన తెలుగువారే ముందుండాలి. దీనినే అజెండాగా పెట్టుకొని మనం పనిచేయాలి. 2) యువగళం: తెలుగుదేశం పార్టీలో యువతకు పెద్దపీట వేయబోతున్నాం. సీనియర్లు, జూనియర్లను గౌరవిస్తాం, పనిచేసేవారిని ప్రోత్సహిస్తాం. గతప్రభుత్వం హెచ్ ఎస్ బిసి, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, అమర్ రాజా, జాకీ వంటి పరిశ్రమలను తరిమేసింది. మన ప్రభుత్వంలో టిసిఎస్, ఎల్ జి ఎలక్ట్రానిక్స్, ఎన్ టిపిసి, బిపిసిఎల్, రిలయన్స్ సిబిజి, ఆర్సెలార్ మిట్టల్ వంటి బడా కంపెనీలను తీసుకువచ్చాం. మెగా డిఎస్సీ ద్వారా 16,347 పోస్టులో జూన్ మాసంలో భర్తీచేస్తున్నాం. యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. మనరాష్ట్రంలో బలమైన యువశక్తి ఉంది. వారికి సరైన అవకాశాలు ఇస్తే దూసుకుపోతారు. అన్నిరంగాల్లో వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే మన లక్ష్యం. 3) స్త్రీశక్తి: అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది మన చంద్రన్న. గత ప్రభుత్వంలో శాసనసభ సాక్షిగా మహిళలను అవమానించారు. సొంత తల్లిని, చెల్లిని మెడపట్టి రోడ్డుపైకి గెంటేశారు. ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్, మహిళలకు విశ్వవిద్యాలయాలు, దీపం పథకం ప్రవేశపెట్టింది తెలుగుదేశం. రానున్నరోజుల్లో మహిళలను మరింత బలోపతం చేసేందుకు స్త్రీ శక్తిద్వారా మనం కృషిచేయాలి. పార్టీ పదవుల దగ్గర్నుంచి అన్నిరంగాల్లో మహిళలకు సమాన బాధ్యత, భద్రత కల్పించాలి. ఈరోజు నేను కొన్ని విషయాలు మీకు చెప్పాలని అనుకుంటున్నాను. చట్టాలు, శిక్షల వల్ల సమాజంలో మార్పురాదు. మార్పు మన ఇంటినుంచే మొదలు కావాలి. ఇప్పుడు కూడా కొన్ని పదాలు వాడుతున్నారు. గాజులు తొడ్డుకున్నావా, చీరకట్టుకున్నావా, ఆడపిల్లలా ఏడవొద్దు లాంటి పదాలు మనం మానేయాలి. అప్పుడే సమాజంలో మార్పు వస్తుంది. మనం ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక మహిళా మంత్రి నాకు చీర, గాజులు పంపిస్తా అన్నారు. అవి పంపిస్తే నా అక్కచెల్లెమ్మలకు కానుకగా ఇచ్చి కాళ్లు మొక్కుతానని చెప్పాను.

4) పేదల సేవలో- సోషల్ రీఇంజనీరింగ్: పేదరికం లేని సమాజం తెలుగుదేశం పార్టీ లక్ష్యం. 2 రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు, పెన్షన్ ఇచ్చింది అన్న ఎన్టీఆర్. చాలీచాలని పెన్షన్ 5రెట్లు పెంచి 200 నుంచి 1000 రూపాయలు చేసింది, వెయ్యి నుంచి 2వేలు చేసింది మన చంద్రబాబు గారు. ఇప్పుడు దేశంలోనే ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా 4వేల రూపాయల పెన్షన్ మన చంద్రన్న అందిస్తున్నారు. డ్వాక్రా, దీపం, అన్న క్యాంటీన్ ఇచ్చింది మన చంద్రన్న. భారతదేశంలో ఏ నాయకుడు సాహసం చేయలేదు. మన నాయకుడు సాహసం చేసి ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా బాబు సూపర్ %-% 6 హామీని అమలుచేసే దిశగా ముందుకు సాగుతున్నాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంచాం. మూసేసిన అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించాం. మెగా డిఎస్సీ ప్రకటించాం. వచ్చేనెలలో తల్లికి వందనం ఇస్తున్నాం. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేస్తాం. ఇప్పుడు పి-4 కాన్సెప్ట్ తో పేదరికం నుంచి కుటుంబాలను బయటకు తీసుకురావడానికి చేయూతనందిస్తున్నారు మన చంద్రన్న. టిడిపి ఆవిర్భావం తర్వాత బడుగు, బలహీనవర్గాలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చింది. పార్టీకి పునాదిగా ఉన్న బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 33శాతం రిజర్వేషన్ ఇచ్చింది తెలుగుదేశం పార్టీ. అందరి ఆమోదంతో ఎస్సీ వర్గీకరణ చేసింది తెలుగుదేశం పార్టీ. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని కుటుంబాలకు సామాజిక సమన్యాయం అందుకే ప్రతివారికి న్యాయం చేసేలా సోషల్ రీఇంజనీరింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

# చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల తనిఖీ




**ఇబ్రహీంపట్నం, మే 27 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని జూపూడి, గుంటుపల్లి గ్రామాల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను డీఎల్ పీవో జి.ఎల్.ఎన్.వి.రాఘవన్ మంగళవారం తనిఖీ చేశారు. పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ, రోజువారీ ఇంటింటి చెత్త సేకరణ, పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మనోజ్, గుంటుపల్లి పంచాయతీ కార్యదర్శి జి.మునేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక-శారిరక ఉల్లాసానికి యోగ ఆవశ్యం



**ఇబ్రహీంపట్నం, మే 27 (వార్తా ప్రభ ప్రతినిధి):** మానసిక శాంతికి ధ్యానం అత్యంత ఆవశ్యమని శాంతివన్ యోగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లంకె జనార్ధన్ అన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద మంగళవారం ఉదయం, సాయంత్రం యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సంజీవని అయిన ధ్యానం ప్రతిరోజూ సాధన చేయాలన్నారు. నిజమైన ఆరోగ్యానికి మూలాలు మనసులో ఉంటాయని, మనసు నిర్మలంగా, నిశ్చలంగా ఉన్నప్పుడు వ్యాధులకు తావుండదన్నారు. శరీరాన్ని మనసును ఒక గాడిలో పెట్టి రెండింటి సమతుల్యతను కాపాడటానికి ధ్యానం అవసరమన్నారు. ధ్యానం శారీరక, మానసిక, భావోద్వేగ, సామాజిక ఆధ్యాత్మిక అంశాలతో పాటు సకలజనుల శ్రేయస్సుకు ప్రాధాన్యమిస్తుందన్నారు. అనంతరం సాధకులతో, మునిసిపల్ సిబ్బందితో యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బి.రమ్యకీర్తన, ఆర్ వో రామకృష్ణ, యోగా టీచర్లు ఎల్.లక్ష్మి, ఎ.శ్రీనివాసరావు, ఎ.వి.సుబ్రహ్మణ్యం, ఎన్.కృష్ణవేణి, ఎన్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మై స్కూల్ ఇటలీ నిర్వాహకులపై స్థల యజమాని దౌర్జన్యం

***సీఎం ప్రజావాణిలో ఇటలీ మహిళా దరఖాస్తు***
***వెంటనే స్పందించిన చిన్నారెడ్డి, దివ్య***




**హైదరాబాద్ మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని రోడ్ నెంబర్ 25 లో స్థలాన్ని లీజుకు తీసుకుని నిర్వహిస్తున్న మై స్కూల్ ఇటలీ విద్యా సంస్థ ప్రాంగణంలో స్థల యజమాని రోనక్ యార్ ఖాన్ సహా అతని అనుచరులు దౌర్జన్యం చేస్తూ భౌతిక దాడిలు చేస్తూ బీభత్సం సృష్టించారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇటలీకి చెందిన ఎన్నారై డాక్టర్ వల్లూరు అపర్ణ సీఎం ప్రజావాణిలో దరఖాస్తు చేశారు.మంగళవారం మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్ లో నిర్వహించిన సీఎం ప్రజావాణిలో ఆమె ఇచ్చిన దరఖాస్తుపై వెంటనే స్పందించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, సీఎం ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ జి. చిన్నా రెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కు ఫోన్ చేసి అపర్ణ ఇచ్చిన దరఖాస్తుపై ఎండార్స్ మెంట్ చేశారు. బాధితురాలికి న్యాయం చేయాలని సైబరాబాద్ సీపీకి సూచించారు. హైదరాబాద్ కు చెందిన డాక్టర్ వల్లూరు అపర్ణ 35 ఏళ్ల కింద యూకే లో డిగ్రీ, పీజీ, పిహెచ్ డీ పూర్తి చేసి ఇటలీకి చెందిన ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ పెపో్ప ను వివాహం చేసుకుని ఇటలీలో స్థిర పడ్డారు.మాతృదేశంపై మమకారంతో దేశంలోని పలు రాష్ట్రాల్లో డాక్టర్ వల్లూరు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ హైదరాబాదులో మై స్కూల్ ఇటలీ విద్యా సంస్థను నెలకొల్పాలని రోనక్ యార్ ఖాన్ కు చెందిన ఎకరం స్థలాన్ని 2027 వరకు లీజు అగ్రిమెంట్ చేసుకున్నారు. ఆ స్థలంలో స్కూలు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండగా స్థల యజమాని దౌర్జన్యంగా భౌతిక దాడులతో భీభత్సం చేస్తూ ప్రాంగనాన్ని స్థలాన్ని వెంటనే ఖాళీ చేయాలని ఒత్తిడి పెంచుతున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వివాదంపై మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఇప్పటికే కేసు నమోదైంది.

# వశిష్ట గోదావరి తీరాన యోగ సందడి

**నరసాపురం, మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం వశిష్ట గోదావరి తీరాన యోగ సందడి నెలకొంది అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని గోదావరి తీరాన నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డిలు ముఖ్య అతిథిగా విచ్చేశారు. పట్టణ ప్రముఖులు వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు వేసి మెడిటేషన్ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందన్నారు

## కన్నడ భాషలో అనువదింపబడ్డ వసుధ కవితలు




గుడివాడ,మే 27 (వార్తాప్రభ) : సాహితీ మిత్రులు వ్యవస్థాపకుడు, కవి రచయిత వసుధ బసవేశ్వర రావు రాసిన కొన్ని కవితలను హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కవి రచయిత, అనువాద కర్త కొడిహళ్లి మురళీ మోహన్ కన్నడంలో అనువదించారు. ఆయన రైల్వే లో ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తూ, పత్రికా సంపాదకుడిగా, గ్రంథ సమీక్షకుడిగా విశేష కృషిగా సాహిత్య పరమైన సేవలందిస్తున్నారు. ఇటీవల తెలుగులోని పలువురు కథల కథలను, కవితలను సేకరించి కన్నడంలోకి అనువదించి "కదంబ" అనే గ్రంథాన్ని కన్నడ భాషలో ప్రచురించారు. అందులో వసుధ రాసిన "రైల్లో పోయాక" అన్న తెలుగు కవితను కన్నడంలో ముద్రించారు. అదే విధంగా 2001లో హైదరాబాద్ కి చెందిన సాహితీ పరిశోధకులు డా. వి.వి.బి రామారావు ఆంగ్లంలో ప్రచురించిన "వా యిసెస్ ఆన్ ది వింగ్", "మోర్ వాయిస్ ఆన్ ది వింగ్" అనే రెండు గ్రంథాలలోనూ అప్పట్లో వసుధ రాసిన రెండు కవితలని ఆంగ్లంలోకి తర్జుమా చేసి ప్రచురించారు. ఇలా వసుధ కవితలు ఇతర భాషలలోకి అనువాదం కావడం పట్ల పట్టణంలోని పలు సాహిత్య సంస్థల ప్రతినిధులు కొడాలి సోమసుందర రావు, హెచ్ ఆర్ చంద్రం, డి.ఆర్.బి ప్రసాద్, మోకా మాధవ రావు, వంగిపురపు వీర రాఘవాచారి, విశ్వ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘ నాయకులు చింతలూరి సత్యనారాయణ, భవిరి శంకర్ నాథ్, రవి సుధాకర్, వి. కృష్ణ కిషోర్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ వసుధ ను అభినందించారు.

## పనిచేసే నాయకుడు ఉంటే ప్రజలకు మంచి జరుగుతుంది -టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల..

- పేద ముస్లిం కుటుంబానికి రూ.90వేల సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి పత్రాలు అందించిన టిడిపి నాయకులు..



గుడివాడ,మే 27 (వార్తాప్రభ) : పనిచేసే నాయకుడు ఉంటే ప్రజలకు ఎంత మంచి జరుగుతుందో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆచరణలో చేసి చూపిస్తున్నారని గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు అన్నారు. స్థానిక 11వ వార్డుకు చెందిన పేద మైనార్టీ కుటుంబానికి మంజూరైన రూ.90వేల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి పత్రాలను పార్టీ అధ్యక్షుడు రాంబాబు, నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, మైనార్టీ నాయకులు సయ్యద్ గఫార్, 11వ వార్డు టిడిపి ఇంచార్జ్ సయ్యద్ జబిన్, టిడిపి కార్యాలయం ప్రజావేదికలో బాధిత కుటుంబ సభ్యురాలు షేక్ అబ్బాస్ బీబీ కు అందచేశారు. ఈ సందర్భంగా పార్టీ గుడివాడ పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో గుడివాడ నియోజకవర్గంలో కోట్లాది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి అంటే ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పనితనానికి నిదర్శనం అన్నారు. ప్రజల కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా దరఖాస్తు చేసుకున్న రోజుల వ్యవధిలోనే సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు అవుతుండటంతో పేదల సంక్షేమానికి ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో అర్థమవుతుందని రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన "గజేంద్ర" పుట్టినరోజు వేడుకలు



గుడివాడ,మే 27 (వార్తాప్రభ) : మంగళవారం గుడివాడ జనసేన రూరల్ మండలం అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర పుట్టినరోజు వేడుకలు గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, కోసూరి ఆంజనేయులు, మరపు పూర్ణ, కాటూరి చంటి, దాకారపు రవి కుమార్, నీల సాయి కృష్ణ మరియు వీరమహిళలు కల్యాణి, భవాని, దుర్గా, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ శాఖ గ్రంథాలయాన్ని సందర్శించిన సంస్థ కార్యదర్శి వేములపల్లి..



గుడివాడ,మే 27 (వార్తాప్రభ) : శాఖ గ్రంథాలయం రాజేంద్రనగర్ నందు సమ్మర్ క్యాంప్ లో భాగంగా మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి రవికుమార్ గ్రంథాలయమును సందర్శించడమైనది. అలాగే గ్రంథాలయ విశ్రాంత ఉద్యోగి అవిర్నేని వెంకటేశ్వరరావు, విశ్రాంత గ్రంథాలయ ఉద్యోగి, మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో విశ్రాంత ఉద్యోగి గుర్రం వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవిర్నేని వెంకటేశ్వరరావు పాటలు పాడారు, అలాగే హరిశ్చంద్ర మహారాజు యొక్క గొప్పతనం చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పేపేటి శాంతి, పాఠకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంలో కార్యకర్తే అధినేత

- కడప మహానాడు తొలిరోజు ప్రసంగంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

చేసిన పార్టీ మాత్రం టీడీపీనే. అటు తెలంగాణ నుంచి ఇటు ఉత్తరాంధ్ర వరకూ అభివృద్ధి అంటే టీడీపీ ఆవిర్భావం ముందు, తర్వాతగా చూడాలి. ఇది చరిత్ర చెప్పిన వాస్తవం. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలకు టీడీపీనే ట్రెండ్ సెట్టర్. టీడీపీ పాలనే బ్రాండ్ అంబాసిడర్. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు నుంచి ఆడబిడ్డల ఆస్తి హక్కు వరకూ, బాలికా విద్యకు ప్రోత్సాహం నుంచి ప్రత్యేక మహిళా వర్సిటీ వరకూ, లోటు కరెంటు నుంచి మిగులు విద్యుత్ వరకూ రూ. 2 కే కిలో బియ్యం నుంచి పక్కా ఇళ్ల వరకూ, రూ.30 పింఛను నుంచి రూ.4 వేల పింఛను వరకూ, వంట కష్టాలను దీపం పథకం తప్పించడం నుంచి డ్వాక్రా సంఘాల సాధికారత వరకూ నిరుద్యోగ పరిస్థితులను నుంచి ఐటీ ఉద్యోగాలతో విదేశాల్లో సత్తా చాటే వరకూ, సీమలో రైతుల సాగునీటి కోసం తల్లడిల్లే పరిస్థితి నుంచి డ్రిప్ సబ్సిడీలతో సిరులు పండించే వరకూ, బడుగు బలహీన వర్గాలకు అధికారం చూపిన తొలి పార్టీ టీడీపీ. అడిగే పరస్థితి నుంచి బీసీలు శాసించే పరిస్థితికి తెచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం. ఒక వర్గం, ఒక ప్రాంతం అని కాదు ఏ అంశమైనా పసుపు జెండా పుట్టకముందు పుట్టిన తర్వాత అని గీత గీసి చెప్పే పరిస్థితి. మనందరం టీడీపీ రాజకీయ పాఠశాలలో విద్యార్థులమే.

**నేను నిత్య విద్యార్థిని..** నేను నిత్య విద్యార్థిగా ఉంటాను. ప్రతిరోజూ నేర్చుకుని ప్రజలకు ఉపయోగపడతాను. కార్యకర్తలే నాకు ఆయుధాలు. మీరు నేనూ కలిస్తే ఆకాశమే హద్దుగా పనిచేయొచ్చు. పాజిటివ్ పాలిటిక్స్ మన విధానం, రాష్ట్రం ఫస్ట్ అనేది మన సంకల్పం. ప్రతిపక్షంలో అవినీతిపై పోరాడాము. అధికారంలోకి రాగానే అవినీతి రహిత పాలన అందిస్తున్నాము. ప్రజల ఆస్తులు, ప్రజల హక్కులకు రక్షణ కల్పించాం. ఇకపైనా చేస్తాం. భావితరాల భవిష్యత్ కు అవసమైన పాలసీలు తెచ్చాం. పాజిటివ్ పాలటిక్స్ తో రాజకీయాల్లో విలువలు పెంచిన పార్టీ టీడీపీనే. నేడు తెలుగు రాష్ట్రాల్లో వివిధ పార్టీల్లో టీడీపీ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులే ఉన్నారంటే అదీ మన సత్తా. మనది మోస్ట్ సక్సెస్ ఫుల్ మోడల్. ప్రజలిచ్చిన తీర్పును ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రయోజనాలకే ఉపయోగించాం. సొంత అవసరాలకు వాడలేదు. వాడము. అదే టీడీపీ చిత్తశుద్ధి. మన పార్టీ విధానాలు, మన ఆలోచనలు దేశంలో ఇతర పార్టీలకు బ్లూ ప్రింట్ గా నిలిచాయి.

**సామాజిక న్యాయం టీడీపీతోనే సాధ్యం..** రాజకీయాల్లో సామాజిక న్యాయం టీడీపీ తెచ్చిన అతిపెద్ద విప్లవం. అట్టడుగు వర్గాలకు రాజకీయ అవకాశాలు ఇచ్చాం. 40 ఏళ్లకు ముందే బీసీలను రాజకీయాల్లో భాగస్వాములు చేశాం. ఇదే టీడీపీని తిరుగులేని శక్తిగా మార్చింది. మన తర్వాత దేశంలో అన్ని పార్టీలు బీసీలను గుర్తించే పరిస్థితి వచ్చింది. సంస్థాగతంగా దేశంలో బలమైన పార్టీ టీడీపీ. ఒక ప్రాంతీయ పార్టీగా పుట్టి కోటి సభ్యత్వాతలను 45 రోజుల్లోనే పూర్తి చేసిన ఏకైక పార్టీ టీడీపీ.

**జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర ..** జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాల్లో టీడీపీ కీలకపాత్ర పోషించింది. వాట్ ఏపీ థింక్స్ టుడే... ఇండియా థింక్స్ టుమారో అనేది అనేక సార్లు నిరూపణ అయ్యింది. విద్యుత్ సంస్కరణలు, పీపీపీ విధానంలో మౌలిక సదుపాయాలు, ప్రజల వద్దకు పాలన, జవాబుదారీ వ్యవస్థ వంటివి దేశానికి పరిచయం చేశాం. ప్రస్తుత టెక్నాలజీ యుగంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పార్టీ విధానంలో నూతనత్వం తీసుకొద్దాం. కడప గడ్డపై జరుగుతున్న మహానాడులో అనేక నిర్ణయాలు చర్చించి భావితరాల భవిష్యత్‌కు కార్యక్రమ రూపకల్పన చేస్తాం. ఈ మహానాడు భవిష్యత్‌ను ఒక దశదిశా నిర్దేశించే విధంగా ఉండబోతోంది.

**అభివృద్ధికి కేరాఫ్ ఏపీ కాబోతోంది..** స్వాతంత్రం వచ్చిన తర్వాత 78 ఏళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో రాబోయే 22 ఏళ్లలో అంతకుమించి రెట్టింపు అభివృద్ధి జరగబోతోంది. 2025 మహానాడు ఒక చరిత్ర తిరగరాయబోతోంది. మంత్రి లోకేష్ ఆరు శాసనాలతో ఒక బ్లూ ప్రింట్ విడుదల చేస్తారు. నేరస్థులు ఎక్కడున్నా వదిలిపెట్టే సమస్య లేదు. నదుల అనుసంధానం, పోలవరం పూర్తి చేసి జలహారతి ద్వారా ప్రతి ఎకరాకు నీరిచ్చి తెలుగు ప్రజల రుణం తీర్చేలా తీర్మానం చేస్తాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు నాంది పలుకుతాం. రోడ్లు, రైల్వే, పోర్టులు, ఎయిర్ పోర్టులు వంటివి చేసి ప్రపంచంలోనే లాజిస్టిక్ కాస్ట్ తగ్గేలా మన ఆలోచనలు ఉంటాయి. ఆ రోజు నేను హైటెక్ సిటీ నిర్మించి హైదరాబాద్ లో ఐటీ తెచ్చాను. ఈ మహానాడు ద్వారా క్వాంటమ్ వ్యాలీ, ఏఐకి ప్రాధాన్యత ఇచ్చి తెలుగుజాతిని ముందుకు నడిపిస్తాను. ప్రధాని నాయకత్వంలో వికసిత్ భారత్ తయారుచేస్తే మనం స్వర్ణాంధ్ర 2047 తెచ్చాం. 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ ధ్యేయంగా పెట్టుకుని ప్రతి ఒక్కరి ఆదాయం రూ. 55 లక్షలు ఉండేలా కార్యక్రమం రూపకల్పన చేశాం. ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరగాలి. 2047 నాటికి జీరో పావర్టీ సాధించి దేశానికి ఒక దశదిశ నిర్దేశిస్తాం. ఆ తర్వాత పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించే విధానానికి శ్రీకారం చుడతాం. అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండటం మన విధానం. రాబోయే పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితినే కాదు మనం అనుకున్న విధానాలు అమలు చేసి వ్యవస్థనుగాడిలో పెట్టే బాధ్యత నాది. ప్రపంచంలోనే తెలుగు జాతి నెంబర్ వన్ గా చేసే బాధ్యత మనందరిదీ.

**అవినీతిపై రాజీలేని పోరాటం..** చరిత్ర ఒకసారి చూస్తే కొన్ని కీలక అంశాలపై అందరికీ అవగాహన ఉండాలి. రాజకీయ అవినీతిని ప్రజలు పట్టించుకోరనేది అపోహ మాత్రమే. అవినీతిపై టీడీపీ ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుంది. నాలుగు దశాబ్దాల ప్రయాణంలో అవినీతిపై రాజకీయ లేని పోరాటం చేసిన పార్టీ టీడీపీ. ఉమ్మడి రాష్ట్రంలో 1984లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం నుంచి నిన్నటి విధ్వంస పాలన వరకూ రాజీలేని పోరాటం చేసింది టీడీపీ. ఉమ్మడి రాష్ట్రంలో రాజా ఆఫ్ కరెప్షన్ అనే పేరుతో లక్షల కోట్ల అవినీతిపై టీడీపీ చేసిన పోరాటం నిజమని సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు తేల్చాయి. అదే మన విశ్వసనీయత. వాస్తవాలతో అవినీతిపై పోరాడిన పార్టీ టీడీపీ. హైదరాబాద్ లో ఔటర్ రింగ్ రోడ్డు, వ్యాన్ పిక్, హిందూ, లేపాక్షి భూములపై పోరాడాం. ఓబుళాపురం అక్రమ మైనింగ్ పై మనం చేసిన ఉద్యమం నాడు దేశంలోనే ఒక సంచలనం. ఓబుళాపురం అక్రమాలు నిజమని పదేళ్ల తర్వాత కోర్టులు గుర్తించి శిక్షలు వేశాయి. మన ప్రతి పోరాట ఫలితం నేడు కళ్లముందు కనపడుతోంది.

**విధ్వంస పాలకులను ప్రజలు తరిమికొట్టారు..** గతంలో ప్రభుత్వాలు చేసిన అవినీతి ఒక ఎత్తయితే వైసీపీ చేసిన అవినీతి ఒక ఎత్తు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విధ్వంస పాలకుల స్కాములు లెక్కబెడుతున్నాం. విచారణకు ఆదేశాలిచ్చాం. ఎవరు అవినీతి చేసినా కక్కించే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుంది. ఎన్నికల్లో మనల్ని గెలిపించి అవినీతి పాలకులను ప్రజలు తరిమేశారు. అక్రమార్కులను శిక్షించే బాధ్యత మనకిచ్చారు. ప్రజా సంపద దోచిన వారిని, గాడి తప్పిన నేతలను, అధికారులను ఉపేక్షించం. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు. మనం అధికారంలోకి వచ్చి ఏడాదయింది. ఏడాది క్రితం రాష్ట్రమంతటా సంక్షోభం. ప్రజలిచ్చిన అవకాశాన్ని బాధ్యతగా స్వీకరించాం. కేంద్ర సహకారంతో ఒక్కో ఇటుక పేర్చుతున్నాం. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. 2024లో వైసీపీని ను చిత్తుచిత్తుగా ఓడించాక ఏపీ ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. ప్రజల్లో అశాంతి పోయింది. ఎవరు ఏం చేస్తారో అనే అలజడి పోయింది. చీకటి తొలగి, భవిష్యత్ పై ఆశలు పెరిగాయి. ఓట్లేసి గెలిపించిన ప్రజల జీవితాలు బాగుచేస్తాం.

**ప్రతి ఒక్కరికీ సంక్షేమం..** రోడ్లు, మౌలిక సదుపాయాలు, వ్యాపారాలు, పెట్టుబడులు, ఉపాధి, ఉద్యోగాలు, నోటిఫికేషన్లతో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. 64 లక్షల మందికి రూ.4 వేలు, రూ.6 వేలు, రూ. 10 వేలు, రూ. 15 వేలు పింఛను ఇచ్చే ఏకైక రాష్ట్రం దేశంలో ఏపీనే. ఏటా రూ.33 వేల కోట్లు నేరుగా పేదల సేవలో మొదటి తారీఖున పేదలకు అదిస్తున్నాం. అన్నా క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నాం. దీపం పథకంతో కోటి మందికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం. ఉచిత ఇసుక, మత్స్యకారుల సేవలో ఆర్థిక సాయం, అర్చకులు, ఇమామ్‌లు, పాస్టర్లకు గౌరవ వేతనాలు పెంచాం. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. స్కూళ్లు తెరిచేలోగా తల్లికి వందనం అందిస్తాం. సీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేయడం, ఏపీలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సాహించడం చేస్తున్నాం. మిరప రైతులకు ఇబ్బంది వస్తే కేంద్రంతో మాట్లాడాం. కోకో రైతులకు ఇబ్బంది వస్తే సబ్సిడీ ఇచ్చాం. సీమలో మామిడి రైతులకు ఇబ్బంది వస్తే ఆదుకుంటున్నాం. పొగాకు రైతులను ఆదుకున్నాం.. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. పారిశ్రామిక వేత్తలతో నమ్మకం కల్పించి పెట్టుబడులు తెస్తున్నాం. 11 నెలల్లో 6 స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డులు పెట్టి 76 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపాం.

## సైబర్ నేరాలు, ఆన్‌లైన్ భద్రత సమస్యలపై కిశోరి బాలికలకు అవగాహన..



గుడివాడ,మే 27 (వార్తాప్రభ) : కిశోరి వికాసం వేసవి శిక్షణా తరగతులలో భాగంగా ఈరోజు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ భద్రత మరియు వివిధ సమస్యలను ఎదుర్కొనడం పై సూపర్‌వైజర్ ఏడీ నసీరున్నీసా అవగాహన కలిగించారు. ఇంటర్‌నెట్ మరియు ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా జరిగే మోసాలు, హ్యాకింగ్ మరియు వ్యక్తిగత సమాచారం దొంగతనం అనేవి సైబర్ నేరాలు ఆన్‌లైన్‌లో మోసపూరితమైన ప్రకటనలు లావాదేవీల ద్వారా డబ్బును దొంగలించడం పేరు, గుర్తింపు మరియు ఇతర వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం, ఆన్‌లైన్‌లో ఒకరిని వేధించడం మరియు బెదరించడం ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల నుండి ఆన్‌లైన్ భద్రత గురించి అవగాహన కలిగి వుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి కాలనీ అంగన్‌వాడీ కార్యకర్తలు ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ దృష్ట్యా కొడాలి నానిని కలిసేందుకు రావద్దు..

- నాయకులకు, అభిమానులకు సూచించిన రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి..

గుడివాడ,మే 27 (వార్తాప్రభ) : మాజీ మంత్రి కొడాలి నాని ఆరోగ్య సమాచారంపై వైసిపి నాయకులు దుక్కిపాటి శశి భూషణ్ పత్రికా ప్రకటన విడుదల చేసారు. సర్జరీ తర్వాత ఎక్కువమంది ఆయనను కలిస్తే ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు సూచనలతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో కొడాలి నాని కుటుంబ సభ్యుల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని వైసీపీ శ్రేణులు, అభిమానులు దయచేసి ఆయనను కలిసేందుకు హైదరాబాద్ రావద్దని శశిభూషణ్ ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఇటీవల సన్నిహిత మిత్రుడు కొడుకు రిసెప్షన్లో తప్పనిసరి పరిస్థితుల్లో పాల్గొనడం జరిగిందన్నారు. డాక్టర్లు సూచనల మేరకు కోవిడ్ దృష్ట్యా సర్జరీ తర-ువాత ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉన్నందున అప్పటివరకు దయచేసి పార్టీ శ్రేణులు, అభిమానులు ఆయనను కలిసేందుకు హైదరాబాద్ రావద్దని దుక్కిపాటి విజ్ఞప్తి చేసారు. రెండు నెలల్లో ఆయన పార్టీ శ్రేణులు మరియు అభిమానులకు కొడాలి నాని అందుబాటులో ఉంటారని శశి భూషణ్ తెలిపారు.

## గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ..



గుడివాడ,మే 27 (వార్తాప్రభ) : మంగళవారం ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన మధ్యాహ్నం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ముఖద్వారం దగ్గర శేగు సురేష్ మరియు పద్మాల వివాహ వార్షిక దినోత్సవం పురస్కరించుకొని ఈ రోజున ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడినది. వారికి మా కృతజ్ఞతలు.. ఈ కార్యక్రమంలో ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ, సెక్రటరీ ఎం. లక్ష్మీనారాయణ రెడ్డి, ట్రెజరర్ చలువది మోహన్ రావు, ఎం. వీరశేఖర్, పామర్తి కేశవరావు, ఎస్ .జగ్గారావు, వెంకన్న బాబు, మెరుగు మాల బ్రహ్మయ్య, శైలజ, ఐశ్వర్య మరియు చిన్నం గంగాధర్ రావు అనేకమంది పెద్దలు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేసినారు.

## యోగాంధ్ర మాసోత్సవంలో లో భాగంగా సచివాలయ సిబ్బంది కి శిక్షణ

పెనుగంచిప్రోలు,మే 27 (వార్తాప్రభ) : యోగాంధ్ర మాసోత్సవంలో లో భాగంగా పెనుగంచిప్రోలు మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం యోగాంధ్ర లో రిజిస్టర్ అయిన సచివాలయం స్టాఫ్ కు ఉదయం 7 గం ల నుండి 8 గం ల వరకు యోగ క్లాస్ జరిగినది. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ జి.శ్రీను, సచివాలయస్టాఫ్ పాల్గొన్నారు. ఆయుస్మాన్ డాక్టర్ లు డాక్టర్ కొల్లూరు వాణి, డాక్టర్ దుర్గమల్లేశ్వర్ రావు లు యోగ మెలకువలు గురించి తెలియజేసారు. యోగాంధ్ర గురించి ర్యాలీ నిర్వహించిన్నారు. ఉదయం 11 గం లకు జీశస్ డైరెక్టర్ మరియు ఆయుష్ డిపార్ట్మెంట్ వారు ద్వారా యోగంధ్ర గురించి మండల స్థాయి అధికారులు మరియు సచివాలయ సిబ్బంది హాజరైనారు.

# నగదు బదిలీ కోసం ఆధార్‌కు బ్యాంక్ అకౌంట్‌ను, ఎన్‌పిసిఐ లింకేజ్ చేయుట తప్పనిసరి..

- తక్షణమే పోస్టు ఆఫీసును సంప్రదించాలంటూ సూపరింటెండెంట్ శ్రీనివాసు..

గుడివాడ,మే 27 (వార్తాప్రభ) : సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం ఆధార్ కార్డుకు బ్యాంక్ అకౌంట్ ను అనుసంధానం మరియు ఎన్‌పిసిఐ లింకేజ్ చేయుట తప్పనిసరి కావున అందుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని పోస్టల్ డిపార్ట్మెంట్ కు రాష్ట్ర ప్రభుత్వం లిఖిత పూర్వక సందేశమను ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ప్రకాష్‌కి ఇచ్చినట్లు గుడివాడ డివిజన్ సూపరింటెండెంట్ ముత్యాల శ్రీనివాసు తెలియజేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించదలచిన సంక్షేమ పథకాలు తల్లికి వందనం మరియు అన్నదాత సుఖీభవ వంటి పథకాల నగదు నేరుగా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాకు జమ చేయుటకు ఎన్‌పిసిఐ మ్యాపర్ లో ఆధార్ కార్డుకు బ్యాంక్ అకౌంట్ మ్యాపింగ్ చేయాల్సి ఉంటుంది. అయితే మన రాష్ట్రంలో సుమారు 51 లక్షల మందికి వారి బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ సీడింగ్ లేని కారణంగా గత సంవత్సరంలోనే జిఎస్‌డబ్ల్యుఎస్ డిపార్ట్మెంట్ మరియు పోస్టల్ డిపార్ట్మెంట్ వారు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కొంత పురోగతి సాధించిన విషయం తెలిసిందే. అయితే ఇంకా గుడివాడ డివిజన్ పరిధిలో నాలుగు వేలకు పైగా లబ్ధిదారులలో ఆధార్ అనుసంధానం కాలేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పోస్టల్ డిపార్ట్మెంట్‌ను సచివాలయ యంత్రాంగం మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సమన్వయంతో జూన్ 5వ తేదీ లోగా అందరికీ ఆధార్ సీడింగ్ తో పాటు ఎన్‌పిసిఐ లింకేజ్ చేస్తూ ఖాతాలను ఓపెన్ చేయడం ద్వారా సంక్షేమ పథక ఫలితాలు ఇబ్బంది లేకుండా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ ఆధార్ సీడింగ్ జరిగిన ఐపిపిబి ఖాతాలో జమ కాబడిన పథకాల నగదు ను ఏ పోస్ట్ ఆఫీస్ లో అయినా తీసుకునే సదుపాయంతో పాటు ఫోన్ పే, గూగుల్ పే, డాక్ పే వంటి యాప్ లకు లింక్ చేసుకుని ఆన్లైన్ ట్రాన్సాక్షన్స్ నిఫ్ట్, ఐఎంపిఎస్, యుపిఐ కూడా చేసుకునే సౌకర్యం కూడా కలదు అని తెలిపారు. కావున ఆధార్ సీడింగ్ అవ్వని వారు వెంటనే తమ దగ్గరలోని పోస్టు ఆఫీసు నందు సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలకు సిద్ధంగా ఐపిపిబి అకౌంట్ కు ఆధార్ సీడింగ్ చేసుకొనగలరని సూపరింటెండెంట్ శ్రీనివాసు తెలియజేశారు.

# నేటి నుండి జాతీయ సబ్ జూనియర్ రోయింగ్ ఛాంపియన్ షిప్

- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మంత్రి కొండా సురేఖ
- ఏర్పాట్లు పరిశీలించిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

హైదరాబాద్,మే 27 (వార్తాప్రభ) : ఈరోజునుండి 31 31 మే వరకు హుస్సేన్ సాగర్ లేక్ లో 26వ సబ్ జూనియర్ జాతీయ రోయింగ్ ఛాంపియన్ షిప్ కు పోటీలు జరగనున్నాయి. అండర్- 13 అండర్- 15 బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగాల్లో జరిగే ఈ పోటీలలో 23 రాష్ట్రాల నుండి దాదాపు దాదాపు 350 మంది రోయర్లు ఇందులో పాల్గొనబోతున్న ఈ పోటీలను ఈరోజు మంత్రి కొండా సురేఖ ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించితెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, తెలంగాణరోయింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.పీ. మిథున్ రెడ్డితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన క్రీడాకారులు టెక్నికల్ అఫీషియల్సుకు చేసిన ఏర్పాట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ జరూర్ ఆనా అన్న నినాదంతో టూరిజం ప్రమోషన్ కు కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం స్పోర్ట్స్ టూరిజాన్ని కూడా ప్రమోట్ చేసే చర్యల్లో భాగంగా ఎన్నో జాతీయ అంతర్జాతీయ పోటీలకు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇస్తోందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో గత ఏడాది కాలంగా , రాష్ట్రంలో



ఉన్న అన్ని క్రీడా మైదానాలు క్రీడాకారులతో కళ కళ లాడుతున్నాయని అన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు కూడా అత్యంత వైభవంగా దిగ్విజయంగా కొనసాగుతున్నాయని, గతంలో కన్నా రెట్టింపు సంఖ్యలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన అన్నారు. ఉచిత యోగ జుంబా డ్యాన్స్ ఏర్పాటు చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రతిరోజు మైదానానికి వచ్చి ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. మరిన్ని జాతీయ, అంతర్జాతీయ టోర్నమెంట్లకు హైదరాబాద్ వేదిక కాబోతోందని ఆయన తెలిపారు. నాలుగు సంవత్సరాల తర్వాత ఈ టోర్నమెంట్ కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వబోతుందని, స్పోర్ట్స్ అథారిటీ తరపున సంపూర్ణ సహకారం అందజేస్తూ అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. తెలంగాణ రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.పీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో రోయింగ్ క్రీడాభివృద్ధికి ఈ పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో వివిధ క్రీడా సంఘాలు పలు జాతీయ అంతర్జాతీయ పోటీలకు హైదరాబాద్ ను వేదికగా ఎంచుకుంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోద్రోణాచార్య అవార్డు గ్రహీత రోయింగ్ కోచ్ ఇస్మాయిల్, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్ అడ్మినిస్ట్రేటర్ ఎన్ కె గోకుల్, అసోసియేషన్ కార్యదర్శి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

# దుమ్ము రేపుతున్నాయి..

● ఓవర్ లోడింగ్‌తో కంకర,ఇసుక,బూడిద టిప్పర్లు ● దెబ్బతింటున్న రహదార్లు ● దుమ్ము, ధూళి తో నిండిపోతున్న వెల్వడం గ్రామం ● నాగులూరు లో మట్టి రోడ్డుగా మారిన ఆర్ అండ్ బి రహదారి ● ప్రజలకు శ్వాసకోశ సమస్యలు ● పట్టించుకోని రవాణా శాఖ అధికారులు










**క్వారీలు, చెరువుల నుంచి గ్రావెల్,మెటల్, రబ్బీసు,బూడిద, మట్టిని తరలిస్తున్న టిప్పర్లు, ట్రాక్టర్లు పరిమితికి మించిన లోడ్‌తో పరుగులు తీస్తున్నాయి.క్వారీలపై మాత్రమే దాడులు నిర్వహిస్తున్న రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు లారీలు, ట్రాక్టర్లపై దృష్టి సారించక పోవటంతో వారికి ఎదురే లేకుండా పోయింది. ఇలా ఓవర్‌లోడ్‌తో టిప్పర్లు, ట్రాక్టర్లు వేగంగా ప్రయాణిస్తుండడంతో గ్రావెల్,మెటల్ రబ్బీసు, మట్టి పెళ్లలు రోడ్లపై పడుతున్నాయి. ఈ మట్టి పెళ్లలు ఆ వాహనాల టైర్ల కిందే నలిగి, రోడ్ల నిండా దుమ్మును పరుస్తున్నాయి.ఈ దుమ్ము ఆయా గ్రామాలు, పట్టణాల్లోని ప్రజలను తీవ్ర ఇబ్బందికి గురిచేస్తోంది.చాలా మంది శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు.అయినా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.**

**మైలవరం,మే 27 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం, జి.కొండూరు మండలాల్లో పెద్దఎత్తున అధికార, అనధికార క్వారీయింగ్ జరుగుతోంది.రెడ్డి గూడెం మండలం నాగులూరు జువ్వి చెరువుల్లో మట్టి తవ్వకాలు కూడా ఇదే కోవలో జరుగుతున్నాయి. ప్రధానంగా క్వారీ ఏరియాల నుంచి వచ్చే పెద్ద టిప్పర్లు ఓవర్‌లోడ్‌తో వేగంగా నడుస్తుండటంతో ప్రజలకు ఒకపక్క ప్రాణ భయం, మరోపక్క ఈ టిప్పర్లు లేపే దుమ్ముతో శ్వాసకోశ సంబంధ వ్యాధుల భయం వెంటాడుతున్నాయి.పరిమితికి మించి లోడ్ వేయటంతో టిప్పర్లు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ టిప్పర్లు అపరిమిత వేగంతో పరుగులు తీస్తుండడంతో ఇతర వాహనచోదకులు కూడా ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు.

**దుమ్ము ధూళితో నిండిపోతున్న వెల్వడం గ్రామం:** రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా మైలవరం పట్టణంలో చంద్రబాబు నగర్ సర్కిల్ సమీపంలోని బుడమేరువాగుపై ఉన్న వంతెన దగ్గర నుంచి వెల్వడం అడ్డరోడ్డు వరకు ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు పై బిటి ని పూర్తిగా తొలగించి మెటల్, రబ్బీస్ పరిచారు.అయితే ఏ కారణం చేతనో రహదారి అభివృద్ధి పనులు నిలిచిపోయా యి.ఈ రహదారిపై నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు జరుగుతున్నాయి. ముఖ్యంగా మైనింగ్, క్వారీ కార్యకలాపాలు దుమ్మును మరింతగా పెంచుతున్నాయి. ఆర్ టి ఓ, ఆర్ అండ్ బి, మైనింగ్ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా ఓవర్ లోడ్ కంకర,ఇసుక, బూడిద( ఫ్లై యాష్ )లారీల వల్ల 30 వ,65వ జాతీయ రహదార్లు ప్రమాదకరంగా మారుతున్నాయి.రోడ్లపై ద్విచక్ర వాహనదారులు, పాద చారులు ఇబ్బంది పడుతున్నారు. డ్రైవర్ క్యాబిన్ పైభాగం వరకు లారీలలో బూడిద,ఇసుక, కంకరు లోడ్ చేయడం వల్ల ఆ బూడిద,ఇసుక, కంకరు లారీల వెనక వచ్చే ద్విచక్ర వాహనదారుల కళ్ళు దుమ్ము, ధూళి, ఇసుకతో నిండిపోతున్నాయి.దీంతో వాహనాలు నడపడానికి ఇబ్బంది పడుతున్నారు. మ-రోవైపు మట్టి ట్రాక్టర్లతో ఆర్ అండ్ బి రహదారు లు మట్టి రోడ్లుగా తయారవుతున్నాయి.

**నాగులూరు లో మట్టి రోడ్డుగా మారిన ఆర్ అండ్ బి రహదారి:** రెడ్డిగూడెం మండలం,నాగులూరు గ్రామ శివారు జువ్వి చెరువు నుంచి పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తు న్నారు.ట్రాక్టర్ల ట్రక్కు కు వెనుకవైపు డోర్లు లేక పోవడంతో మట్టి పెళ్లలు రహదారిపొడవునా పడుతున్నాయి.ఈ మట్టి పెళ్లలు ట్రాక్టర్ చక్రాల కింద పడి నలిగి పోవడంతో బిటి రోడ్డు కాస్త మట్టి రోడ్డుగా దర్శనమిస్తోంది.అసలే వర్షాలు పడుతు న్నాయి.చెరువు మట్టి కావడంతో వర్షానికి ఆర్ అండ్ బి రహదారి బురదగా మరే అవకాశం ఉంది.రాత్రి వేళ ఈ రహదారిపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం లేకపోలేదు.ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఓవర్ లోడింగ్ టిప్పర్లు, మట్టి ట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణి జాగృతి ఆవిర్భావం

● కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ● టీబీజీకేఎస్ తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తాం యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం ● సింగరేణి 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించిన ఎమ్మెల్సీ కవిత ● సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం ● కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతితో సింగరేణిని అంతం చేయాలని చూస్తోంది ● కార్మికులు, వారి కుటుంబాలకు మెరుగైన విద్య, వైద్యం అందజేయాలి ● సింగరేణి డీఎంఎఫ్ టీ నిధులను ప్రభుత్వం కొడంగల్, మధిర నియోజకరవర్గాలకు తరలించింది ● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్,మే 27 (వార్తాప్రభ) :** సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సింగరేణి జాగృతి ఆవిర్భావ సమావేశంలో ఆమె మాట్లాడారు. సింగరేణిలోని 11 ఏరియాల కార్మికులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీబీజీకేఎస్ తో సమన్వయం చేసుకుంటూ సింగరేణి జాగృతి పని చేస్తుందన్నారు. సింగరేణి కార్మికులు విద్య, వైద్యం కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతితో సింగరేణి సంస్థనే అంతం చేయాలని కుట్రలు పన్నుతోందని వాటిని అడ్డుకుంటామన్నారు. సంస్థలో 40 వేల మందికిపైగా కార్మికులు పని చేస్తుంటే వారిలో సగానికిపైగా యువకులే ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా 11 ఏరియాలకు సింగరేణి జాగృతి కో ఆర్డినేటర్లను నియమిస్తున్నామని కవిత ప్రకటించారు. సింగరేణి స్కూళ్లను పునరుద్దరించి సీబీఎస్ఈ సిలబస్ లో విద్యాబోధన చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ హాస్పిటళ్లలో ఉచిత వైద్యం అందజేయాలన్నారు. కార్మిక కాలనీల్లో మెరుగైన వసతులు కల్పించాలని, తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 1970లో నిర్మించిన క్వార్టర్స్ కూలిపోయే దశలో ఉన్నాయని, అన్ని రీజియన్లలో కార్మికుల కోసం కొత్త క్వార్టర్స్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్టుల్లో ఎస్ డీ ఎల్ వెహికిల్స్ ను సింగరేణి కార్మికులతోనే నడిపించాల్సి ఉండగా ఆ మిషన్లను ప్రైవేటు వాళ్ల తో నడిపిస్తున్నారని, ఇది ఓపెన్ కాస్టుల నుంచి కార్మికులను తొలగించే కుట్ర అన్నారు. వెంటనే ప్రైవేట్ వ్యక్తులతో పని చేయించడం ఆపివేయాలన్నారు. సింగరేణి సంస్థ ద్వారా సమకూరుతున్న డీఎంఎఫ్ టీ నిధులను కార్మికులకు మెరుగైన వసతులు కల్పించడానికి వినియోగించుకుండా సీఎం, డిప్యూటీ సీఎంల నియోజకవర్గాలు కొడంగల్, మధిరకు తరలించుకుపోతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ గారి నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్దరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోందన్నారు. జైపూర్ పవర్ ప్లాంట్ సెకండ్ ఫేజ్ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.5 వేల కోట్లతో ప్రతిపాదిస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాదిలోపే రూ.9 వేల కోట్లకు పెంచిందని అంటే సంస్థను తమ అవినీతితో ఈ ప్రభుత్వం ఏ స్థాయిలో దెబ్బతీయాలని చూస్తుందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఎక్స్ ప్లోజివ్స్ టెండర్లలోనూ భారీ అక్రమాలకు పాల్పడ్డారని, ఏకంగా టెండర్ ను మూడు రెట్లు పెంచారని తెలిపారు. 130 ఏళ్ల సింగరేణి చరిత్రలోనే ఇంతటి అవినీతిని ఎప్పుడూ చూడలేదన్నారు. అధికారాన్ని అడ్డంపెట్టుకొని సంస్థను ముంచేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకొని తీరుతామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతామన్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగ నియామకాలు జీఎం స్థాయిలో చేస్తారని.. సీఎం తన పబ్లిసిటీ స్టంట్ కోసం ఉద్యోగులను ఇబ్బంది పెడుతూ హైదరాబాద్ కు పిలిపించి అపాయింట్ మెంట్లు ఇస్తున్నారని మండిపడ్డారు. పెండింగ్ లో ఉన్న మారు పేర్ల సమస్యను పరిష్కరించి వారికి ఉద్యోగ అవకాశం వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారి తరుపున సింగరేణి జాగృతి ఉద్యమిస్తుందన్నారు. రాజకీయ పార్టీలకు సింగరేణి అంటే తమ ప్రయోజనాలు మాత్రమేనని.. కార్మికులకు ఆ సంస్థే జీవితమని అన్నారు. వారందరి తరుపున తాము పని చేస్తామన్నారు. కార్మికుల కోసం తాను స్వయంగా బొగ్గు గనులు, ఓపెన్ కాస్టుల వరకు వచ్చి కూర్చొంటానని హామీ ఇచ్చారు. ఓపెన్ కాస్టుల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. సింగరేణి జాగృతికి అనుబంధంగా మహిళల విభాగం కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

# ఐక్యతతో రాజ్యాంగ పదవులను చేజిక్కించు కుందాము

● బి.సి.నేత గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మేకల రాములు యాదవ్, భేరి రామచందర్ యాదవ్





**హైదరాబాద్, మే 27 (వార్తాప్రభ) :** హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న బర్కత్ పురా నారాయణగూడ ఫ్లైఓవర్ పక్కన ఉన్న బిసి కార్యాలయం లో గడ్డం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గడ్డం పొలిటికల్ అకాడమీ ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యేగా, ఎంపీగా మరియు లోకల్ బాడీ సర్పంచ్, ఎంపిటీసీ జడ్పిటిసి మరియు కార్పొరేటర్ నుంచి జి హెచ్ ఎం సి మేయర్ వరకు జరిగే ఎన్నికల్లో పోటీ చేయాలని కూతుహలము ఉన్న యువత మహిళలు మరియు ఎవరైనా సరే బీసీకి చెందినవారు ఈ పొలిటికల్ అకాడమీ ట్రైనింగ్ లో పాల్గొనవ చ్చని చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. అగ్రవర్ణాల వాళ్లే అధికారంలో ఉంటూ సామాజిక న్యాయం బీసీలకు దక్కకుండా చేస్తున్నారని, బీసీ సామాజిక వర్గాలైనా 135 బిసి కులాలు తమ తమ నియోజకవర్గాల్లో పోటీ చేయటానికి ఉత్సాహం ఉన్న యువత గాని, నాయకులు గాని ఈ యొక్క రాజకీయ శిక్షణ తరగతులకు హాజరు కావాలని తెలంగాణ బిసి ప్రజానీకానికి "గడ్డం" పిలుపునిచ్చారు. ముఖ్యంగా 33 జిల్లాలలో నుండి 119 ఎమ్మెల్యే నియోజకవర్గాల వరకు రాజకీయ శిక్షణ అకాడమీలో పాల్గొని రాజకీయ అనుభవాన్ని సాధించుకొని ప్రత్యక్షంగా రాజకీయాల్లో పాల్గొని ఎన్నికల్లో పోటీ చేసి అధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేద్దా మని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షు లు మేకల రాములు మాట్లాడుతూ గడ్డం పొలిటికల్ అకాడమీలో రాజకీయ కుతూహలత కలిగిన యువతి యువకులు మరియు బీసీ లందరూ పాల్గొని శిక్షణ పొంది తమ తమ నియోజకవర్గాల్లో సర్పంచ్ నుండి హైదరాబాద్ మేయర్ వరకు మరియు చట్టసభల్లోను పోటీ చేసి గెలిచి నిలిచి అధికారం సాధించాలని కోరడం జరిగింది. బీసీల్లో ఐకమత్యం లేక 75 సంవత్సరాలు దూరంగా ఉండడం జరిగిందనీ,, ఇప్పుడు ఐకమత్యంతో అధికారం సాధిద్దామని బీసీలందరూ సహకరించి అన్ని సంఘాలు ఏకమై అధికారం సాధించాలన్నారు. మరో ముఖ్య నాయకుడు, తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు జేఏసీ చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో బీసీ లందరూ ఏకం కావాలని ఐకమత్యంతో అధికారమే అంతిమ లక్ష్యంగా సీఎం పీఠాన్ని కైవసం చేసుకుందామనీ, ఓబిసి ప్రజలకు మరియు బహుజన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లందరికీ పిలుపునివ్వడం జరిగింది. ఐకమత్యమే మన బీసీల యొక్క బలం అని, ఐకమత్యంతోనే మనం అధికారం సాధించగలుగుతామన్నారు. అధికారమే అంతిమ లక్ష్యం అధికారం సాధిస్తే అన్ని సమస్యలకు అదే పరిష్కారం అన్నారు. పేదరిక నిర్మూలన విద్యా ఉద్యోగం ఉపాధి వైద్యం అన్నింటిని బీసీలు సాధించవచ్చు అనే దానికోసం మనం ఏకమై ఐకమత్యంతో అధికారం సాధిద్దామని పిలుపునివ్వడం జరిగింది. ముఖ్యంగా ఈ అకాడమీ ఏర్పాటు విషయంలో గడ్డం శ్రీనివాస్ యాదవ్ తెలిపిన విధంగా ఓబిసి యువతీ యువకులు మరియు రాజకీయంగా పోటీలో ఉండటానికి ఉత్సుకత ఉన్న నాయకులకు తప్పకుండా పిలుపు నిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలని ముఖ్యంగా మాట్లాడటానికి ఇబ్బందిగా ఉన్నవాళ్లు స్పీకింగ్ థెరపీలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, స్టేజ్ ఫియర్ పోయే విధంగా అందరిని తయారు చేసి ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొని పోటీ చేయటానికి అర్హులుగా అకాడమీ చేస్తుందని భేరి రామచందర్ చెప్పడం జరిగింది. అదేవిధంగా ఒక్క కులంతో అధికారం కు రాలేమని బీసీ లోని ముఖ్య కులాలైన యాదవులు, మ-న్నూరు కాపు, ముదిరాజులు, గౌడ్స్, పద్మశాలీలు తదితరులు నాయకత్వం వహించి మిగతా ఎంబీసీ కులాలతో కలుపుకొని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందరు జేఏసీగా ఏర్పడి అధికారం సాధిద్దామని అందుకుగాను గడ్డం పొలిటికల్ అకాడమీ మనకు పొలిటికల్ ప్లాట్ ఫామ్ గా ఉపయోగపడుతుందని బేరి రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు.ప్రజలారా ఓబిసి యొక్క శిక్షణ అనంతరం యువతకు ముఖ్యంగా మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జేఏసీ ఆధ్వర్యంలో దానికి మేం శ్రద్ధ వహిస్తామని పేర్కొన్నారు. ఐకమత్యంగా పోరాడుదాం గ్రామీణము నుండి హైదరాబాద్ పట్టణం వరకు అధికారం సాధిద్దామని సర్పంచ్ నుండి మేయర్ వరకు ఎంపీ, ఎమ్మెల్యే మరియు అన్ని పదవులలో బీసీలు పోటీకి దిగి గెలవాలని గెలిచే అధికారం దక్కించుకోవాలని చెప్పడం జరిగింది. అడుక్కుంటే అధికారం ఎవరివ్వరు.. మనం గెలవడమే ముఖ్యమని దానికి బీసీ లందరూ ఐకమత్యంతో బహుజనులను కలుపుకొని ముందుకెళ్లి అధికారం సాధిద్దామని కోరడం విశేషం. ఈ కార్యక్రమంలో గొల్ల ప్రసాద్ యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి బీసీ బీసీ అధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, వినోద్ యాదవ్, కుమార్ యాదవ్, మహేష్ గౌడ్, శివకుమార్, ప్రసాద్, బాల్రెడ్డి , యాదవ్ హక్కుల తోట సమితి రాష్ట్ర అధ్యక్షులు గరికే శ్రీనివాస్ యాదవ్, డాక్టర్ కుమార్ యాదవ్ అభిమానులు,బి. సి .పెద్దలు పాల్గొని ఈ పొలిటికల్ అకాడమీ ప్రారంభోత్సవమును విజయవంతం చేయడం జరిగింది. ఈ పొలిటికల్ అకాడమీలో ప్రశాంత్ కిషోర్ పాండే, యుపి లాలు ప్రసాద్ మిత్రులను, ములాయం సింగ్ యాదవ్ కుమారుడైన కిరేష్ యాదవ్ ను పిలిపించుకొని శిక్షణ ఇవ్వడం జరుగుతుందని గడ్డం శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

# ఈ నెల 31 న ఏపీఎన్జీజిఓ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎన్నిక

● రాష్ట్ర అధ్యక్షుడిగా విద్యా విద్యాసాగర్ ఎన్నిక దాదాపు ఖరారు.
● విద్యాసాగర్ పదవీ స్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం




**విజయవాడ,మే 27 (వార్తాప్రభ) :** ఈ నెల 31 వ తేదీన ఏపి ఎన్ జీజీఓ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎన్నిక జరగనున్న నేపథ్యం లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల ఆకాంక్షలు మేరకు ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర సంఘానికి అధ్యక్షునిగా ఎ.విద్యాసాగర్ ఎన్నిక దాదాపు ఖరారు కావడంతో ఈ నెల 31న ఆయన పదవీ స్వీకార చేసే అవకాశం ఉం దని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేయాలని ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ నగర అధ్యక్షకార్యదర్శులు సి వి ఆర్ ప్రసాద్ నజీరుద్దీన్ లు తెలిపారు. ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ విజయవాడ నగరశాఖల కార్యవర్గ సమావేశం మంగళవారం గాంధీనగర్‌లోని ఏపీ ఎన్‌జీవో హెూమ్ నందు జరిగింది. సమావేశంలో నగర అధ్యక్షులుసి వి ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఏపీ ఎన్‌జీజీవో సంఘానికి అధ్యక్షునిగా పనిచేస్తున్న కేవీ శివారెడ్డి ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ ను రాష్ట్ర సంఘ అధ్యక్షునిగా ఎన్నుకోవాలని రాష్ట్రంలో ఇప్పటికే అనేక జిల్లాల కార్యవర్గాలు తీర్మానాలు చేశాయన్నారు. ఈ నేపథ్యంలో 31వ తేదీన రాష్ట్ర కార్యవర్గం సమావేశం నిర్వహించి కోఆప్షన్ పద్ధతిలో విద్యాసాగర్‌ను అధ్యక్షునిగా ఎన్నుకోనున్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో పోరాట పటిమగలిగిన ఏకైక నాయకుడు విద్యాసాగర్ అని, ఆయన రాష్ట్ర సంఘ పగ్గాలు చేపట్టాలని ప్రతి ఉద్యోగి ఆసక్తితో ఎంతోకాలంగా ఎదురుచూస్తురాన్నారు. ఆయన సారథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు తీరుతాయని, ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, డిమాండ్లు నెరవేరతాయని ఉద్యోగులు ప్రగాఢంగా నమ్ముతున్నారన్నారు. ఎన్‌టీఆర్ జిల్లా కార్యవర్గం కూడా ఆయనకు మద్దతు తెలుపుతూ తీర్మానించినట్లు తెలిపారు. జిల్లా కార్యదర్శి ఎస్ కె నజీరుద్దీన్ మాట్లాడుతా ఈ నెల 31న ఉదయం విద్యాసాగర్ అధ్యక్షునిగా ఎన్నికకాబడిన అనంతరం విజయవాడలోని శేషసాయి కల్యాణమండపంలో పదవీ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దఎత్తున వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఏపీ ఎన్‌జీజీవో సంఘ నాయకులు తరలి వస్తారని అన్నారు కార్యక్రమానికి నగర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరఎలా కార్యవర్గ సభ్యులు కృషి చేయాలన్నారు .గతంలో విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశాలు, కార్యక్రమాలను విజయవంతం చేయడంలో నగర శాఖ కార్యవర్గానికి ఎంతో అనుభవముందన్నారు. కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి, సంఘ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేయాలని కోరారు సమావేశంలో నగర శాఖ సహాధ్యక్షుడు పి. రాజశేఖర్ కోశాధికారి డి ఎస్ ఎన్ శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులు మధుసూధనరావు, షేక్ ఖాసిం సాహెబ్, ఎం.శ్రీనివాసరావు, పి.విద్యాసాగర్, కె.శివశంకర్ బి.విజయశ్రీ ఏం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ గుండెపోటుతో కన్నుమూత



**హైదరాబాద్,మే 27 (వార్తాప్రభ) :** వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ (57) మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. హైదరాబాద్‌లోని ఎఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మదన్ లాల్, సోమవారం సాయంత్రం గుండెపోటుకు గురవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా, వైద్యుల ప్రయత్నాలు ఫలించలేదు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మదన్ లాల్, వైరా నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రజాసేవలో పేరు గడించారు. ఆయన మృతితో పార్టీ తీవ్ర విషాదంలో మునిగింది. ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ బీఆర్ఎస్ నాయకత్వం సంతాపం వ్యక్తం చేసింది. వైరా ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన ఆయన మృతి పార్టీకి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. మదన్ లాల్ మృతిపట్ల వైరా నియోజకవర్గ ప్రజలు, రాజకీయ నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు.

# నగరాలలో 2 సెంట్ల ఇళ్ల స్థలం నిర్మాణ వ్యయం 5 లక్షలు ఇవ్వాలి - జి. కోటేశ్వరరావు




**విజయవాడ,మే 27 (వార్తాప్రభ) :** సిపిఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో ఈ రోజు దాసరి భవన్ లో పత్రిక విలేకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భముగా జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా ఇళ్లులేని పేదలకు నగరాలలో 2 సెంట్లు, గ్రామాలలో 3 సెంట్లు ఇళ్లస్థలం ఇస్తామని అలాగే ఇళ్ళు నిర్మించుకోవడానికి 4 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఏడాది కావస్తున్నా ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు చేపట్టాకపోవడం శోచనీయం అన్నారు. అందుకే సిపిఐ రాష్ట్ర సమితి జూన్ 3 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాకు పిలుపు ఇవ్వటం జరిగిందని, ఈ పిలుపులో భాగంగా విజయవాడ నగర పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులతో జూన్ 3 వ తేదీ ఉదయం 10 గం. లకు గాంధీనగర్, తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపడుతున్నట్లు జి.కోటేశ్వరరావు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో విలేకర్ల సమావేశంలో సహాయ కార్యదర్సులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, నగర నాయకులు మూలి సాంబశివరావు, కె.వి. భాస్కరరావు, తాడి పైడయ్య, అప్పారబోతు రాము, తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188